www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 37 సోమవారం, నవంబర్ 03, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400




# మన మహిళలు విశ్వవిజేతలు

## ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్

### ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో గెలుపు

### షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో -ఐసీసీ 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్






ముంబయి

స్వప్నం సాకారమైంది. మహిళల క్రికెట్‌కు మరో అగ్రజట్టు వచ్చేసింది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్ అవతరించింది. 2005, 2017లో ఊరించిన ఐసీసీ ప్రపంచకప్‌ను మనోళ్లు 2025లో పట్టేశారు. భారత మహిళల జట్టుకు ఇదే తొలి ఐసీసీ ప్రపంచకప్ టైటిల్ విజయం.అమ్మాయిలు సాధించారు. అందని ద్రాక్ష అనుకున్న ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను దక్కించుకున్నారు. ఈ జట్టుతో విజేతగా నిలువటం సాధ్యమేనా అనుకునే దశ నుంచి భారత మహిళల క్రికెట్ దశ దిశను మార్చుతున్న జట్టు ఇదే అనే స్థాయికి హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఎదిగింది. తొలిసారి టైటిల్ పోరుకు చేరుకున్న దక్షిణాఫ్రికా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. షెఫాలీ వర్మ (87, 2/36), దీప్తి శర్మ (58, 5/39) బ్యాట్‌తో, బంతితో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుత ప్రదర్శన చేశారు. షెఫాలీ, దీప్తి అర్ధ సెంచరీలతో తొలుత 298 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్.. వికెట్ల వేటలో ఆ ఇద్దరి మాయాజాలంతో దక్షిణాఫ్రికాను 246 పరుగులకు కుప్పకూలింది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్ చాంపి

2లో.

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం


- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి



2లో.

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

- ఇబ్రహీంపట్నంలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న సిట్
- భారీ పోలీసు బందోబస్తు మధ్య నాటకీయ పరిణామాలు
- రాజకీయ కక్షతోనే తనను ఇరికించారన్న జోగి రమేశ్
- ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన జోగి అరెస్టు



**అమరావతి :** నకిలీ మద్యం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు ఏపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. ఈ రోజు ఉదయం భారీ పోలీసు బలగాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంటికి చేరుకున్నారు.

మిగతా 2లో.

## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

### ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లినరాకెట్
- భారత నావికాదళానికి చెందిన
- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



మిగతా 2లో.

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం **సీఎంఎస్-03** ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

- హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు



**హైదరాబాద్, నవంబర్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు.

మిగతా 2లో.

## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

- ఈనెల 4న కృష్ణా జిల్లాలో మాజీ సీఎం పర్యటన
- పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నంలో పర్యటించనున్న జగన్
- దెబ్బతిన్న పంటల పరిశీలన
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం ఆయన కృష్ణా జిల్లాలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు.

మిగతా 2లో.

# మన మహిళలు విశ్వవిజేతలు

**ముంబయి**

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీ మన సొంతమైంది. గ్రూప్ దశలో మిశ్రమ ప్రదర్శనతో కంగారు పెట్టినా.. సెమీఫైనల్లో అసమాన రీతిలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఆదివారం ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. బ్యాట్, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ దక్షిణాఫ్రికాపై పైచేయి సాధించిన భారత్ తొలిసారి ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడింది. స్పిన్నర్లు దీప్తి శర్మ (5/39), షెఫాలీ వర్మ (2/36) కలిసి ఏడు వికెట్లతో మాయాజాలం సృష్టించగా 299 పరుగుల భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ (101, 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో ఒంటరి పోరాటం చేసినా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం దక్కలేదు. టజ్మిన్ బ్రిట్స్ (23), సునె లుస్ (25), అనెరి డెర్క్‌సెన్ (35)లు మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగులు చేసింది.

షెఫాలీ వర్మ (87, 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58, 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో రాణించారు. స్మృతీ మంధాన (45, 58 బంతుల్లో 8 ఫోర్లు), రిచా ఘోష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్ ఖకా (3/58) మూడు వికెట్లు పడగొట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన షెఫాలీ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. అంతకుముందు, వర్షంతో ఫైనల్ మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ఆరంభమైంది. రిజర్వ్ డే అందుబాటులో ఉన్నా.. ఎటువంటి ఓవర్ల కోత లేకుండా ఆదివారమే అంతిమ పోరు ముగిసింది.






### షెఫాలీ, దీప్తి దూకుడు

వర్షం ప్రభావిత మ్యాచ్‌లో టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పిచ్‌పై తేమ, పదునైన పేస్‌తో ఆరంభంలో వికెట్లు ఆశించిన సఫారీలకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతీ మంధాన (45) చెక్ పెట్టారు. సావధానంగా ఆడిన ఓపెనర్లు పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 64 పరుగులు జోడించారు. మంధాన, షెఫాలీ మెరవటంతో తొలి వికెట్‌కు భారత్ 104 పరుగులతో అదిరే ఆరంభం అందుకుంది. అర్ధ సెంచరీ ముంగిట స్మృతీ నిష్క్రమించినా.. షెఫాలీ జోరు తగ్గలేదు. 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే అర్ధ శతకం సాధించింది. సెమీస్ స్టార్ జెమీమా రొడ్రిగ్స్ (24)తో కలిసి షెఫాలీ మరో 62 పరుగుల భాగస్వామ్యంలో మెరిసింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన షెఫాలీ వన్డేల్లో కెరీర్ ఉత్తమ స్కోరు సాధించింది. 166/1తో భారీ స్కోరు దిశగా సాగుతున్న భారత్‌ను ఖకా నిలువరించింది. వరుసగా షెఫాలీ, జెమీమా రొడ్రిగ్స్‌ను సాగనంపి సఫారీలను రేసులోకి తెచ్చింది. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (20) సహా ఆల్‌రౌండర్ ఆమన్‌జోత్ కౌర్ (12) అంచనాలను అందుకోలేదు.

ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58), వికెట్ కీపర్ రిచా ఘోష్ (34) ఆఖర్లో భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. సహజశైలిలో నెమ్మదిగా ఆడిన దీప్తి వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 53 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించింది. రిచా ఘోష్ కాస్త వేగంగా ఆడింది. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధనాధన్ షో చూపించింది. దీంతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిల్‌లో (11-40 ఓవర్లు) 4 వికెట్లకు 165 పరుగులు చేసిన భారత్.. ఆఖరు పది ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు సాధించింది. ఆరంభంలో షెఫాలీ, మంధాన%ొ% ఆఖర్లో దీప్తి శర్మ, రిచా ఘోష్‌లు బాధ్యతాయుత ఇన్నింగ్స్‌లు ఆడారు. సఫారీ బౌలర్లలో ఖకా (3/58) మూడు వికెట్లతో రాణించింది.

### లారా పోరాటం వృథా




ప్రపంచకప్ ఫైనల్. సఫారీ లక్ష్యం 299 పరుగులు. డివై పాటిల్ స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలం. అయినా, టైటిల్ పోరు ఒత్తిడిలో ఛేదన అంత సులువు కాదు. ఓపెనర్లు లారా వోల్వార్ట్ (101), టజ్మిన్ బ్రిట్స్ (23) చక్కటి భాగస్వామ్యం అందించారు. తొలి వికెట్‌కు ఓపెనర్లు 52 పరుగులు జోడించారు. వికెట్ల మధ్య పరుగులో సమన్వయ లోపంతో బ్రిట్స్ రనౌట్‌గా నిష్క్రమించింది. పవర్‌ప్లే ఆఖరు ఓవర్లో భారత్ బ్రేక్ సాధించింది. ఆ తర్వాత శ్రీ చరణి మాయ చేసింది. ప్రమాదకర అన్నెకె బాచ్ (0)ను ఎల్బీగా అవుట్ చేసింది. దీంతో 62/2తో దక్షిణాఫ్రికా ఒత్తిడిలో పడింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ ఓ ఎండ్‌లో నిలబడింది. దూకుడుగా ఆడుతూ రన్‌రేట్‌ను నియంత్రణలో ఉంచింది. సునె లుస్ (25), లారా జోడీ మూడో వికెట్‌కు 51 బంతుల్లో 52 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇక్కడే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ మంత్రాంగం పని చేసింది. పార్ట్‌టైమ్ స్పిన్నర్ షెఫాలీ వర్మ చేతికి బంతిని ఇచ్చిన హర్మన్‌కౌర్.. వరుస ఓవర్లలో వికెట్లు రాబట్టుకుంది. లుస్ రిటర్న్ క్యాచ్‌తో నిష్క్రమించగా.. మారిజానె కాప్ (4) లెగ్‌సైడ్ షాట్‌కు వెళ్లి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చింది. షెఫాలీ వరుస ఓవర్ల వికెట్లు దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టింది. అనెరి డిర్క్‌సెన్ (35), లారా ఆరో వికెట్‌కు 61 పరుగులు జోడించి సఫారీ శిబిరంలో ఆశలు రేపారు. 7 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 45 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన లారా.. 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 96 బంతుల్లో సెంచరీ సాధించింది. రాధ ఓవర్లో వరుస సిక్సర్లతో చెలరేగిన డెర్క్‌సెన్.. భారత్‌ను ఒత్తిడికి గురి చేసింది. దీప్తి శర్మ మాయాజాలంతో డెర్క్‌సెన్ సహా జాఫ్టా, ట్రయాన్‌లు పెవిలియన్‌కు చేరారు. సెంచరీ తర్వాత లారా సైతం వికెట్ కోల్పోవటంతో సఫారీ ఆశలు ఆవిరయ్యాయి. 45.3 ఓవర్లలో దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌటైంది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో మాయ చేయగా.. షెఫాలీ వర్మ (2/36) కీలక వికెట్లతో ఆకట్టుకుంది.

### స్కోరు వివరాలు

**భారత్ ఇన్నింగ్స్ :** స్మృతీ మంధాన (సి) జఫ్టా (బి) ట్రయాన్ 45, షెఫాలీ వర్మ (సి) లుస్ (బి) ఖకా 87, జెమీమా రొడ్రిగ్స్ (సి) వొల్వోర్ట్ (బి) ఖకా 24, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి) మలబా 20, దీప్తి శర్మ (రనౌట్) 58, ఆమన్‌జోత్ కౌర్ (సి,బి) డిక్లర్క్ 12, రిచా ఘోష్ (సి) డెర్క్‌సెన్ (బి) ఖకా 34, రాధ నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు : 15, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298.

వికెట్ల పతనం : 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298.

బౌలింగ్ : మారిజానె కాప్ 10-1-59-0, అయబోంగ ఖకా 9-0-58-3, మలబా 10-0-47-1, నదినె డిక్లర్క్ 9-0-52-1, సునె లుస్ 5-0-34-0, చోలె ట్రయాన్ 7-0-46-1.

**దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ :** లారా వోల్వోర్ట్ (బి) ఆమన్‌జోత్ (బి) దీప్తి 101, టజ్మిన్ బ్రిట్స్ (రనౌట్) 23, బాచ్ (ఎల్బీ) శ్రీచరణి 0, సునె లుస్ (సి,బి) షెఫాలీ వర్మ 25, మరిజానె కాప్ (సి) ఘోష్ (బి) షెఫాలీ వర్మ 4, సినాలో జాఫ్టా (సి) రాధ (బి) దీప్తి 16, అనెరి డెర్క్‌సెన్ (బి) దీప్తి 35, ట్రయాన్ (ఎల్బీ) దీప్తి 9, నదినె (సి) హర్మన్‌ప్రీత్ (బి) దీప్తి 18, ఖకా (రనౌట్) 1, మలబా నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 14, మొత్తం : (45.3 ఓవర్లలో ఆలౌట్) 246.

**వికెట్ల పతనం :** 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246.

**బౌలింగ్ :** రేణుక సింగ్ 8-0-28-0, క్రాంతి గౌడ్ 3-0-16-0, ఆమన్‌జోత్ కౌర్ 4-0-34-0, దీప్తి శర్మ 9.3-0-39-5, శ్రీ చరణి 9-0-48-1, రాధ యాదవ్ 5-0-45-0, షెఫాలీ వర్మ 7-0-36-2.

## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

(మొదటి పేజి తరువాయి)

ఈ పర్యటనలో భాగంగా ఆయన పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావం తెలిపేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పెడన, మచిలీపట్నంలో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.

జగన్ పర్యటన వివరాలను మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు కుదేలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమా వంటి కీలక పథకాలను రద్దు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.

ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించే విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికిందని వారు దుయ్యబట్టారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో 16 సార్లు అల్పపీడనాలు, తుపానులు సంభవించినా రైతులకు సరైన సహాయం అందలేదని పేర్కొన్నారు. సుమారు రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), ఈ-క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శలు గుప్పించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మొంథా తుపాను రైతుల నడ్డి విరిచిందని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ గానీ, కార్యాచరణ గానీ లేకపోవడంతో రైతులకు భరోసా కల్పించేందుకే జగన్ ఈ పర్యటన చేపడుతున్నారని పేర్ని నాని, తలశిల రఘురాం వివరించారు. రైతుల పక్షాన నిలబడి, వారి గళాన్ని బలంగా వినిపించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తక్షణ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

(మొదటి పేజి తరువాయి) నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, **సీఎంఎస్-03 -** 03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్ -ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి

రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు



భావిస్తున్నారు. ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

(మొదటి పేజి తరువాయి)

హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

**పేదల పైనే హైడ్రా ప్రతాపం..** ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

తొలుత ఆయన అనుచరుడైన రామును విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, హైడ్రామా నడుమ జోగి రమేశ్‌ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూనే జోగి రమేశ్ పోలీసు వాహనంలోకి ఎక్కారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు విచారణలో వెల్లడించినట్టు సమాచారం. ఈ వాంగ్మూలాన్ని కీలక ఆధారంగా తీసుకుని సిట్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు. అయితే, ఈ ఆరోపణలను జోగి

# నాలుగు లక్షల విలువ చేసే జిట్రేగు కలప పట్టివేత, కేసు నమోదు



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 02(పీపుల్స్ న్యూస్):** శనివారం జంగాలపల్లి క్రాస్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా ఉదయం 8:30 గంటల సమయంలో ఏపి 03 వై 8433 అనే టాటా బొలెరో వాహనం రాగా అట్టి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీస్ లు ఆపిన ఆగకుండా అతివేగంగా నడుపుతూ ఆపకుండా వెళ్తుండగా అనుమానం వచ్చి దానిని ఆపి తనిఖీ చేయగా అందులో ఎటువంటి పర్మిషన్ లేకుండా 4 లక్షలు విలువ చేసే 31 జిట్రేగి కలప దుంగలు అక్రమ రవాణా చేస్తుండం తో వెంటనే పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి అక్రమ రవాణా చేస్తున్న నిందితుల వివరాలు 1)తడబోయిన ప్రశాంత్ s/o మల్లయ్య వయసు:32 కులం:ముదిరాజ్ R/o నర్సంపేట 2)సోప్పరి మధు S/o యాకాంబరం వయస్సు 28, కులం ముదిరాజ్, Occ:కూలి R/o నర్సంపేట.

## ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..? రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?

మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.ఫైబర్ వల్ల కలిగే లాభాలు..ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.ద

## మీ కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను తప్పనిసరిగా తినాల్సిందే..!

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.బీట్ రూట్, నిమ్మరసం..మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు క్లీన్ అవడమే కాదు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. బరువు తగ్గేందుకు కూడా అల్లం రసం పనిచేస్తుంది.కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజుకు 1 గ్లాస్ కు మించి తాగకూడదు. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

ఈ ఆహారాలు కూడా అవసరమే..అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి.

# శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

## యువత అన్ని రంగాల్లో రాణించాలి: సిఐ కరుణాకర్,

**రేగొండ,నవంబర్ 2(పీపుల్స్ న్యూస్):** శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా రూపొందించిన భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ ఆదివారం జాతర ప్రాంగణంలో జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ ఆడియో ఆవిష్కరణకు గనపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఆడియోను ఆవిష్కరించారు.తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి, స్వయంగా గానంతో ఆలపించడం విశేషం. వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు.బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, యువకులు ఏదో ఒక కలను (నైపుణ్యాన్ని) కలిగి ఉండాలని, యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, యాత్ర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి, రొంటాల వెంకట స్వామి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్, ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు, రొంటాల రఘుపతి, సుంకరి శ్రీధర్, సిరంగి కిరణ్, గంగాధరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.





# యాదవ సంఘాలు ఐక్య కార్యాచరణతో యాదవ రాజు కాటమరాజు, రాజనీతిజ్ఞుడు బిపి మండల్ విగ్రహాలను ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి.

**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 02 ( పీపుల్స్ న్యూస్) :** సమాజ గౌరవానికి, ఐక్యతకు సంకేతంగా విగ్రహాల ప్రతిష్ఠ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అనేక గొప్ప నాయకులు, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. అలాంటి వారిలో యాదవ రాజు కాటమరాజు రాజనీతిజ్ఞుడు బిపి మండల్ పేర్లు ప్రత్యేక స్థానం పొందాయి. వీరి సేవలు, త్యాగాలు, దార్శనికత యాదవ సమాజానికే కాకుండా, మొత్తం భారత దేశానికీ మార్గదర్శకాలు. ఇప్పుడు సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ప్రతి యాదవ నియోజకవర్గ కేంద్రంలో ఈ ఇద్దరు మహానుభావుల విగ్రహాలను ప్రతిష్ఠించడం అత్యంత అవసరమని యాదవ సంఘాలు భావిస్తున్నాయి. కాటమరాజు–ధైర్యం, స్వాభిమానానికి ప్రతీక కాటమరాజు భారత చరిత్రలో ఒక గర్వకారణం. ఆయన యాదవ వంశానికి చెందిన వీరరాజు. సమానత్వం, న్యాయం, ప్రజాహితం ఆయన పాలనలో ప్రధానంగా నిలిచాయి. ఆయన ధైర్యసాహసాలు, సాంఘిక చైతన్యం యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కాటమరాజు కేవలం రాజు మాత్రమే కాదు %–% ప్రజల రాజు. సమాజంలో ఉన్న వర్గ విభజనలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజానాయకుడు. ఈ విగ్రహాల ద్వారా ఆయన వారసత్వాన్ని యువతకు పరిచయం చేయడం సమాజం బాధ్యత.

బిపి మండల్ %–% రాజకీయ చైతన్యానికి మూర్తిరూపం

బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బిపి మండల్) భారత రాజ్యాంగ స్ఫూర్తిని జీవించిన నాయకుడు. ఆయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక బీసీలకు సామాజిక, విద్యా, ఆర్థిక న్యాయం అందించే పునాది వేసింది. ఆయన ధైర్యం వల్లే బీసీ వర్గాలు ప్రభుత్వ సేవల్లో, విద్యలో, రాజకీయాల్లో తమ హక్కులను పొందగలిగాయి. బిపి మండల్ విగ్రహాలు ప్రతి నియోజకవర్గంలో ప్రతిష్ఠించబడితే, ఆ సమాజ చైతన్యానికి ప్రేరణగా నిలుస్తాయి.



విగ్రహాల ప్రతిష్ఠ – సమాజ ఐక్యతకు పునాది

విగ్రహాల ప్రతిష్ఠ అనేది కేవలం సాంప్రదాయ కార్యక్రమం కాదు. అది ఒక ఆత్మగౌరవ యజ్ఞం. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కాటమరాజు, బిపి మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా యాదవ సమాజం తన గౌరవాన్ని, చరిత్రను తిరిగి గుర్తించుకుంటుంది. ఈ విగ్రహాలు యువతకు స్ఫూర్తి స్థావరాలు అవుతాయి. ప్రతి ఒక్కరు సమాజ చరిత్ర, మహానుభావుల సేవల గురించి తెలుసుకునేలా అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలి.

ఐక్య కార్యాచరణ అవసరం

యాదవ సమాజం విభిన్న ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, లక్ష్యం ఒక్కటే %–% సమాజ అభివృద్ధి. కాబట్టి, అన్ని యాదవ సంఘాలు, జేఏసీలు, విద్యార్థి సంఘాలు, సేవా సంస్థలు కలిసి ఒకే వేదికపై ఐక్య కార్యాచరణ చేపట్టాలి. విగ్రహాల ప్రతిష్ఠ కోసం నిధులు సమకూర్చడం, స్థలాలను గుర్తించడం, ప్రభుత్వ సహకారం తీసుకోవడం వంటి చర్యలు సమిష్టిగా సాగాలి.

ఐక్యతే సమాజ బలం. విభజనలతో కాకుండా కలసికట్టుగా నడిస్తేనే సమాజ గౌరవం పెరుగుతుంది.

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

ఇలాంటి విగ్రహాలు, స్మారకాలు కేవలం రాతి రూపాలుగా కాకుండా, చైతన్య చిహ్నాలుగా నిలుస్తాయి. యువతలో చరిత్ర పట్ల గౌరవం పెరుగుతుంది. కాటమరాజు ధైర్యం, బిపి మండల్ దార్శనికత – ఈ రెండింటి సమ్మేళనం యాదవ సమాజానికి దారితీసే దీప్తిమంతమైన దిశగా మారుతుంది.సమాజ గౌరవం నిలుపుకోవాలంటే చరిత్రను సజీవంగా ఉంచాలి. కాటమరాజు, బిపి మండల్ విగ్రహాల ప్రతిష్ఠతో యాదవ సమాజం తన ఐక్యతను, బలం, చరిత్రను ప్రపంచానికి తెలియజేయగలదు. ఇది కేవలం విగ్రహ ప్రతిష్ఠ కాదు యాదవ ఆత్మగౌరవ పునరుద్ధరణ. యాదవుల ఐక్యత, శక్తి, గౌరవం ప్రజల్లో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. యాదవ సమాజం యొక్క చరిత్ర, ఆత్మగౌరవానికి అంకితమైన మహత్తర యజ్ఞం అవుతుంది.

# సైనికులను కించపరిచేలా మాట్లాడిన సీఎం దిష్టిబొమ్మ దహన యత్నం



## అడ్డుకున్న పోలీసులు.

**రేగొండ,నవంబర్ 2 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ దేశ సైనికులను కించపరిచే విధంగా మాట్లాడిన సందర్భంగా బిజెపి శ్రేణులు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసుల అడ్డుకున్నారు. ఆదివారం సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ రేగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ముందుగా రోడ్డుపై బైఠాయించి కొద్దిసేపు సేమ్ టు వ్యతిరేకంగా నినాదా లు చేశారు. ఈ క్రమంలో నిరసనకు కూర్చున్న బిజెపి శ్రేణులు ఒక్కసారిగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి మెరుపు వేగంగా కార్యకర్తలు దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసు లు అడ్డు తగిలారు. కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ..శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పాపయ్య తప్పు పట్టారు.సీఎం మాట్లాడిన మాటలు దేశాన్ని, సైన్యాన్ని అవమానించేలా ఉన్నాయని తక్షణమే దేశానికి సైన్యానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పాపన్న డిమాండ్ చేశారు.లేని పక్షాన పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, ఆయన బిజెపి శ్రేణులతో కలిసి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి,కిషన్ మోర్చా అధ్యక్షులు పొల్సాని తిరుపతిరావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్,జిల్లా నాయకులు కాంతల నారాయణరెడ్డి ,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు జగ్గన్న, మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్ మండల ఉపాధ్యక్షులు ఎల్లావుల రాజు,సర్వ్ కుమార్ మండల నాయకుడు సాధు దేవేందర్, శ్రీనివాస్ గౌడ్, సత్యంగౌడ్,బీజేవైఎంనాయకులుదేశ్మీరాజుశివరాజ్ పాల్గొన్నారు.



# గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉంటే.. పుట్టబోయే పిల్లల్లో ఎలాంటి వ్యాధులు వస్తాయంటే..?

గర్భం ధరించిన మహిళలు తినే ఆహారం విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలన్న విషయం అందరికీ తెలిసిందే. అన్ని పోషకాలు ఉండే ఆహారాలను వారు రోజూ తీసుకుంటేనే గర్భస్థ శిశువు ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుకతో ఎలాంటి లోపాలు, వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే ప్రస్తుతం చాలా మంది గర్భిణీలు తమకు తెలియకుండానే పోషకాహార లోపంతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. స్త్రీలు సాధారణ సమయంలో కన్నా గర్భం దాల్చినప్పుడు రోజూ కాస్త ఎక్కువ ఆహారాన్ని తినాల్సి ఉంటుంది. అలాగే నీళ్లను కూడా కాస్త ఎక్కువగానే తాగాలి. దీని వల్ల శిశువుకు అన్ని పోషకాలు అంది ఆరోగ్యంగా జన్మించేందుకు అవకాశాలు ఉంటాయి. ఇక గర్భిణీలు అన్ని పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తీసుకున్నట్లే విటమిన్ డి ఉండే ఆహారాలను కూడా రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. చాలా మంది గర్భిణీలు విటమిన్ డి ఆహారాన్ని సరిగ్గా తినడం లేదు. దీని కారణంగా శిశువులకు అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.అధిక బరువు సమస్య..గర్భిణీలు సరైన పౌష్టికాహారం తినకపోతే దాని ప్రభావం పుట్టబోయే బిడ్డపై పడుతుంది. గర్భిణీలు చాలా మందిలో విటమిన్ డి లోపం సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల పిల్లలు పుట్టిన తరువాత అనేక సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉండడం వల్ల శిశువులు మరీ అధిక బరువుతో జన్మిస్తున్నారని, వారు స్థూలకాయం బారిన పడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. అలాగే అలాంటి చిన్నారులకు 6 ఏళ్ల వయస్సు వచ్చిన తరువాత నడుం చుట్టు కొలత విపరీతంగా పెరిగి ఊబకాయులుగా మారుతున్నారని హెచ్చరిస్తున్నారు. గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉంటే దాని ప్రభావం పుట్టబోయే శిశువుపై తీవ్రంగా పడుతుందని అంటున్నారు. అలాంటి చిన్నారుల్లో అనేక సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు.గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశం..విటమిన్ డి లోపం గర్భిణీల్లో ఉంటే పుట్టబోయే శిశువులకు గుండె జబ్బులు, మల్టిపుల్ స్లెరోసిస్ వంటి సమస్యలు వస్తున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అలాగే అలాంటి చిన్నారుల్లో క్యాన్సర్, టైప్ 1 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం చాలా మంది మహిళల్లో విటమిన్ డి లోపం ఉంటోంది. వారు గర్భం దాల్చిన తరువాత కూడా ఆ లోపం అలాగే కొనసాగుతుందని, అది తెలియకపోవడం వల్ల చాలా మంది సమస్యలను ఎదుర్కొంటున్నారని అంటున్నారు. విటమిన్ డి లోపం మహిళల్లో ఉంటే వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలని అంటున్నారు. అయితే విటమిన్ డి లోపం ఉన్నవారు ఆ విటమిన్‌ను చాలా సులభంగా పొందవచ్చు. రోజూ కాసేపు సూర్య రశ్మి తగిలేలా ఉదయం పూట ఎండలో నిలుచుంటే చాలు, విటమిన్ డిని శరీరం దానంతట అదే తయారు చేసుకుంటుంది. అలాగే కోడిగుడ్లు, చేపలు, పాలు, చీజ్, పెరుగు వంటి ఆహారాలను తీసుకుంటున్నా కూడా విటమిన్ డి లభిస్తుంది. 66 శాతం మంది మహిళలు..మన దేశంలో సుమారుగా 66 శాతం మంది మహిళలు విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారని అధ్యయనాల్లో తేలింది. గర్భిణీలకు 3వ నెల తరువాత ఈ సమస్య ఎక్కువగా వస్తుందని గుర్తించారు. కనుక గర్భిణీలే కాదు, గర్భం దాల్చని మహిళలు కూడా విటమిన్ డి ఉన్న ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించిన మేర విటమిన్ డి ట్యాబ్లెట్లను కూడా వాడవచ్చు. దీని వల్ల మహిళలు విటమిన్ డి లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే శిశువుల్లో పుట్టుక లోపాలు, వ్యాధులు రాకుండా కాపాడవచ్చు.

## కల్తీ మద్యం కేసు అరెస్ట్‌పై స్పందించిన జోగి రమేష్

**ఎన్టీఆర్ జిల్లా, నవంబర్ 2:** కల్తీ మద్యం కేసులో తన అరెస్ట్ పై వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ తొలిసారి స్పందించారు. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. తానేం నేరం చేయలేదని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ తొక్కిసలాట జరిగితే స్పందించలేదన్నారు. 10 రోజులుగా తన ప్రమేయం లేదని చెబుతున్నా అన్యాయంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.కాసేపటి క్రితమే నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు అయ్యారు. ఆయనకు ఎక్సైజ్ శాఖ అధికారులు సెర్చ్ వారెంట్ అందజేశారు. రమేష్ ఇంట్లో తనిఖీలు చేసేందుకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామ శివ పేరుతో నోటీసులు ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తన నివాసం నుంచి బయటకు వచ్చిన



జోగి రమేష్ ను తనిఖీలు అనంతరం అరెస్టు చేశారు.అరెస్ట్ చేసినంత మాత్రాన తప్పు చేసారని కాదని వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యం కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం కేసులో తమ ప్రమేయం లేదని చెప్పారు. కక్ష సాధింపులో భాగంగానే అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది తనను, ఇప్పుడు తన తండ్రిని అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ అరెస్టులు ఎల్లకాలం సాగవని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకుంటే మంచిదని చెప్పారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ముగ్గురు సభ్యులతో కమిటీ

**శ్రీకాకుళం, నవంబర్ 2:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై విచారణ కొనసాగుతోంది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశాలతో ముగ్గురు సభ్యులతో ఒక కమిటీ కూడా ఈ దుర్ఘటన మీద ఏర్పాటు చేశారు. కమిటీలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, శ్రీకాకుళం కేవీ రమణ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ ఉన్నారు. తొక్కిసలాటకు గల కారణాలను పరిశీలించి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే.ఇలా ఉండగా, కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనమైన విషయం విదితమే. 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఈ ప్రమాదంలో చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యా యి. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది.భక్తుల రద్దీ తో మెట్ల రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరు పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## కాశీబుగ్గ బాధితులకు ఆర్థిక సాయం - రూ.15 లక్షలు ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

**శ్రీకాకుళం, నవంబర్ 2:** ఊహించని విధంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతోనే కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగిందని మంత్రి లోకేశ్ వివరించారు. దుర్ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఆయన హుటాహుటిన శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గకు చేరుకున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని లోకేశ్ పరిశీలిం చారు.ఈ ఘట నలో మృతి చెందిన కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తా మని ఆయన ప్రకటించారు. అనంతరం పలాస సీహెచ్‌సీ కి(కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు) వెళ్లి క్షతగాత్రులను పరామర్శి ంచి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట : ఈ దేవాలయాన్ని(కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయం) 92 ఏళ్ల పండా సొంత నిధులతో నిర్మించారని మంత్రి లోకేశ్ తెలిపారు. స్థానిక అధికారులు, పోలీసులకు ఇంతమంది వస్తారని తెలియదని, సాధారణంగా ఉదయం 6-12, మధ్యాహ్నం 3గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారని వివరించారు. ఉదయం వెళ్లాల్సిన భక్తులు ప్రవేశమార్గంలో వెళ్లారన్నారు. రద్దీ అనూహ్యంగా పెరగడంతో 11.30కు గుడి లోపలకు వెళ్లే



మార్గం మూసేశారని ఆయన వివరించారు. లోపల ఉన్న భక్తులు దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా, బయట ఉన్నవారిలో కొంతమంది లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట జరిగిందన్నారు. పై మెట్లమీద ఉన్నవారు కిందకు పడిపోయారుని చెప్పారు.అందర్నీ అప్రమత్తం చేశాం : భక్తులు ఎక్కువగా వచ్చే ఆలయాల్లో బ్యారికేడ్ల ఫౌండేషన్ 6 అంగుళాల వరకు వేస్తారు. కానీ, ఇక్కడ రెండున్నర అంగుళాలే వేశారని మంత్రి లోకేశ్? తెలిపారు. బ్యారికేడ్ల తర్వాత నేరుగా కాంక్రీట్ ఉందని, అటువైపు పడినవారు ఇబ్బంది పడ్డారని వివరించారు. కొంతమంది చనిపోయారన్నారు. తనకు విషయం తెలియగానే మొదట పలాస ఎమ్మెల్యే శిరీష, తర్వాత మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేశానని లోకేశ్ వివరించారు. అధికారులతో మాట్లాడానని తెలిపారు. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి బాధితులను ఆస్పత్రులకు తరలించారని ఆయన తెలిపారు. ఘటన జరిగినప్పుడు సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఉన్నార న్నారు.కదిరిలో ల్యాండ్ అవ్వగానే ఆయనతో మాట్లాడినట్లుగా లోకేశ్ తెలిపారు. అప్పట్నుంచి సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కేంద్ర సాయంతో కలిపి రూ.17లక్షల పరిహారం : కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన తొమ్మిది మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ మీడియాకు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.3 లక్షలు, కేంద్రం ఇచ్చే రూ.50 వేలు కలిపి రూ.3.50 లక్షలు ఇస్తామన్నారు. మృతుల కుటుంబాలకు మట్టిఖర్చుల కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు. చనిపోయిన వారిలో ముగ్గురు టీడీపీ సభ్యులున్నారని, వీరికి అదనంగా ప్రమాద బీమా కింద పార్టీ తరఫున రూ.5లక్షల చొప్పున ఇస్తామని ఆయన వెల్లడించారు.

## కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం తప్పేది

**శ్రీకాకుళం:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తొక్కిసలాటలో 8 మంది మహిళలతో పాటు ఒక యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ఇది అకారణంగా జరిగిన ఘటన అని చెప్పుకొచ్చారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం తప్పేదని పేర్కొన్నారు. ఆలయ నిర్మాత పాండే ఓ మంచి ఉద్దేశ్యంతో ఆలయం నిర్మించారని గుర్తు చేశారు. కానీ ఆలయ నిర్మాణంలో సాంకేతిక సలహాలు తీసుకోలేదని వివరించారు.కాశీబుగ్గ మృతుల కుటుంబాల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. 7 అడుగుల ఎత్తునుంచి పక్కనున్న రెయిలింగ్‌పై ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఘటనపై వెంటనే మంత్రులును, అధికారులను అలర్ట్ చేశారని పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కలెక్టర్ ఇప్పటికే విచారణ కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలో ఘటనకు సంబంధించి నివేదికను వెల్లడిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.



## జోగి రమేష్, జగన్ లింకులు బయటకు వస్తాయి

**విజయవాడ:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. తప్పులు చేయడం, సమర్థించుకోవడం వైసీపీ డీఎన్‌ఏలోనే ఉందని విమర్శించారు. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ జైలుకు వెళ్లడం ఖాయమని ఎప్పుడో తేలిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోగి రమేష్ ఒక బచ్చా... ఆయన గురించి ఆలోచన చేయడం సీఎం చంద్రబాబుకు అవసరం లేదని తెలిపారు. జనార్ధన్ రావు ఇచ్చిన సమాచారంతో జోగి రమేష్‌ను అరెస్టు చేశారని స్పష్టం చేశారు. విచారణలో జోగి రమేష్. మాజీ సీఎం జగన్ పేరు చెబుతారని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు, లోకేశ్‌లకు అరెస్టుతో సంబంధం లేదని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. జోగి రమేష్‌కు బీసీ కార్డు వేసుకోవడానికి సిగ్గుండాలని విమర్శించారు. దోచిన ఆస్తులను బీసీలకు పంచి పెట్టాలన్నారు. జగన్‌కు కూడా ఈ నకిలీ మద్యం కేసులో పాత్ర ఉందని తెలిపారు. మద్యం కుంభకోణం కేసులో కూడా తాడేపల్లి ప్యాలెస్‌కు డబ్బు చేరినట్లు అధికారులు నిర్ధారించారన్నారు. అసలు ఈ నకిలీ మద్యం వ్యవహారం గత ప్రభుత్వంలో ఎందుకు బయట పెట్టలేదని నిలదీశారు.బాబాయిని చంపలేదని, రూ.42 వేలకోట్లు దోచుకోలేదని జగన్ ప్రమాణం చేస్తే తప్పు చేయనట్లేనా.. అని వెంకన్న ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్, దొంగ ప్రమాణాలు, దోచుకోవడం వంటివి జగన్‌కే



తెలుసని ఆరోపించారు. జగన్ పెద్ద దొంగ, జోగి రమేష్ లాంటి వాళ్లు చిన్న దొంగలు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉంటే రంకెలు వేసే రమేష్.. ఇప్పుడు పోలీసులు రాగానే బాత్రూమ్‌లో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే అరెస్టు చేయండి అన్న రమేష్.. ఇప్పుడు చంద్రబాబు వల్లే అరెస్టు అనడం ఏమిటని చెప్పుకొచ్చారు. ఈ రాష్ట్రాన్ని నాశనం చేసిన వారిలో జగన్, జోగి రమేష్ వంటి వారు చాలా మంది ఉన్నారన్నారు.జనార్ధన్ రావుతో జోగి రమేష్‌కు లింకు ఉందని అధికారుల విచారణలో తేలిందని వెంకన్న స్పష్టం చేశారు. ఇప్పుడు జోగి రమేష్‌కు, జగన్‌కు ఉన్న లింకు బయటకు రాబోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ పూర్తి అయితే.. ఇంకా పెద్ద వాళ్ల పేర్లు బయటకు వస్తాయన్నారు. వైసీపీ నేతలు.. కల్తీ మద్యం పేరుతో ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చారని మండిపడ్డారు. వారి ప్రాణాలు తీసి.. డబ్బులు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ ఈ కేసులో కీలక నిందితుడని ఆయన చెప్పుకొచ్చారు.మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లావాదేవీలు లేకుండా చేసి కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అని వెంకన్న ఆరోపించారు. జగన్ డైవర్షన్ రాజకీయాలు చేయడంలో దిట్ట అని విమర్శించారు. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వారికే అలవాటని దుయ్యబట్టారు. టీడీపీ డీఎన్‌ఏలో ఎటువంటి మోసాలు లేవని స్పష్టం చేశారు. కల్తీ మద్యం కేసులో పాత్రధారులు, సూత్రధారులు అందరూ జైలుకు వెళ్లడం ఖాయమని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న వెల్లడించారు.

## నా భర్తను కావాలనే ఇరికించారు

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కాంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై ఆయన సతీమణి శకుంతల స్పందించారు. నకిలీ మద్యం వ్యవహారంలో తన భర్త పాత్ర ఏమీ లేదని తెలిపారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కావాలనే జోగి రమేశ్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. దుర్గమ్మ సాక్షిగా ఏ తప్పు చేయలేదని ప్రమాణం చేసినప్పటికీ మండిపడ్డారు.తన భర్తపై చంద్రబా బు నాయుడు, నారా లోకేశ్ కక్ష పెట్టుకు న్నారని జోగి శకుంతల అన్నారు. గతంలో అగ్రి గోల్డ్ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇప్పుడు కావాలనే నకిలీ మద్యం కేసులో ఇరికించారని అన్నారు. ఇవాళ ఉదయం తమ ఇంటికి వచ్చిన పోలీసులు, తలుపులు మూ సేసి దౌర్జన్యంగా వ్యహరించారని అన్నారు. పైన దేవుడు ఉన్నాడని, అందరికీ కుటుంబాలు ఉన్నా యని అన్నారు. అన్నింటినీ దేవుడే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. మాకు న్యాయం జరుగ ుతుందని ఆశిస్తున్నామంటూ వ్యాఖ్యానించారు.ఇక జోగి రమేశ్ కుమారుడు రాజీవ్ మాట్లాడుతూ.. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. మా నాన్నను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణ జరపాలని, మా నాన్నకు లై డిటెక్టర్ టెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాడినికే జోగి రమేష్ అక్రమ అరెస్ట్

**అమరావతి :** ఏపీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి తప్పించు కోవడానికి చంద్రబాబు బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 18 నెలలుగా ప్రభుత్వం మీది. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారేని ఆరోపించారు.నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ వైసీపీ నాయకులపై బురదచల్లి అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన



ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి జోగి రమేష్ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు.నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోందని పేర్కొన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ మాఫియా వ్యవహారాలపై మీరే విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

## కాశీబుగ్గ విషాదం ప్రైవేటు ఆలయాలపై ప్రభుత్వం కీలక ప్రకటన

**శ్రీకాకుళం, నవంబర్ 2:** కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విషాదకర సంఘటన వెలుగు చూసింది. కార్తీక ఏకాదశి, శనివారం ఇలా అన్ని కలిసి రావడంతో.. పెద్ద సంఖ్యలు భక్తులు దర్శనానికి తరలి వచ్చారు. ఒకేసారి వేల సంఖ్యలో భక్తులు ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో. శనివారం ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగింది. ఈ ఘటనలో 9మంది చనిపోయారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు కాగా.. ఓ బాలుడు కూడా ఉన్నారు.హరిముకుంద పండా అనే వ్యక్తి ఈ ఆలయాన్ని నిర్మించారు. 4 నెలల క్రితమే దీన్ని ప్రారంభించారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఏ రోజు కూడా కనీసం 2 వేల మంది భక్తులు రాలేదు. అలాంటిది శనివారం నాడు కార్తీక ఏకాదశి కలిసి రావడంతో.. 15 వేల మందికి పైగా భక్తులు తరలి వచ్చారు. దీంతో తోపులాట జరిగి విషాదానికి దారి తీసింది. ఈసంఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తోన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోటు చేసుకున్న విషాదంపై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాశీబుగ్గలోని ఆలయాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి సొంత నిధులతో నిర్మించి నిర్వహిస్తున్నారని.. దీనికి దేవాదాయ శాఖతో ఎలాంటి సంబంధం లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ ఆలయం కేవలం 2 వేల మంది భక్తుల రద్దీని మాత్రమే తట్టుకోగలుగుతుంది. కానీ శనివారం నాడు ఏకంగా 25 వేల మంది భక్తులు దర్శనానికి తరలి రావడంతోనే ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు.దైవ దర్శనానికి వచ్చిన భక్తులు ఇలా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం బాధకరమని తెలిపారు. సంఖ్యలో భక్తులు దర్శనానికి తరలి వస్తారని.. దేవాదాయ శాఖ, అక్కడి అధికారులతో పాటు.. ఆలయం నిర్మించిన వ్యక్తికి కూడా తెలియదని మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా తీవ్ర నష్టం జరిగింది అన్నారు. ఇకపై భవిష్యత్తులో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలానే ప్రభుత్వం కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది.




## జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే గాలికొదిలేశారు

**పశ్చిమగోదావరి, నవంబరు2 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రి నిమ్మల రామానాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన లక్ష్మీపాలెం, గంగడపాలెం గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ క్రమంలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకి ప్రభుత్వ సహాయం అందజేశారు. అలాగే, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం,5 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాధుడే లేరని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు



రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో తీరని నష్టం కలిగిందని చెప్పుకొచ్చారు. తుఫాను చర్యలపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ అధికారులనిచ మంత్రులని అప్రమత్తం చేశారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వంలో తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాధుడే లేరని విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.

# అమెరికా అధ్యక్షుడు ఎప్పుడేం చేస్తాడో ఆయనకే తెలియదనుకుంటా



**అమెరికా :** అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏం చేస్తాడో ఆయనకే తెలియకపోవచ్చునని ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే అనిశ్చితులు, భద్రతా సవాళ్లను ఎదుర్కొనేలా నిరంతరం సైన్యం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, పాత సమస్యలను పరిష్కరించుకునేలోపే కొత్తవి వస్తున్నాయని ఆర్మీ చీఫ్ అన్నారు. ప్రపంచ దేశాల మధ్య ఏ సమయంలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇవాళ ఏం చేస్తున్నారు. ఏం చేయబోతు న్నారు. అనే విషయం ఆయనకే తెలియకపోవచ్చునని వ్యాఖ్యానించారు.మధ్యప్రదేశ్‌లో ఓ కార్యక్రమానికి ద్వివేది హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనం కోసం చేసే యుద్ధాలు అందరి కళ్లకు కనిపించేవని, ప్రస్తుతం కొత్త వ్యూహాలతో దేశాలు పరస్పరం యుద్ధ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాయని చెప్పారు. ఉగ్రవాదం, ప్రకృతి వైపరీత్యాలు, సైబర్ దాడులు, తప్పుడు ప్రచారాల వంటి సవాళ్లను మన సైన్యం ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ సమయంలో తాము కేవలం పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, అయితే ఆ దేశ పౌరులపైనా దాడులకు పాల్పడినట్లు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం అయ్యాయని ద్వివేది తెలిపారు. ఇలాంటి సమస్యలను సమర్థంగా ఎదుర్కోవాలంటే సైన్యం ఆయుధపరంగానే కాకుండా టెక్నాలజీ పరంగానూ మరింత ముందుకు వెళ్లాలన్నారు.ఆపరేషన్ సింధూర్ నుంచి నేర్చుకున్న పాఠాలతో ఆధునిక ఘర్షణలను ఎదుర్కోవడానికి భారత్ సమాయత్తమవుతుందని ద్వివేది తెలిపారు. ఇందుకోసం త్రివిధ దళాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రపం చంలోని పలు దేశాల మధ్య యుద్ధాలను ఆపుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరచూ గొప్పలు చెప్పుకోవడం, ప్రపంచ దేశాలపై ఇష్టానుసారం సుంకాలు విధించడం వంటి చర్యల నేపథ్యంలో ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు.

# తేజస్వీ సీఎం అయితే కిడ్నాపింగ్, వసూళ్లు, హత్య మంత్రిత్వ శాఖలు ఏర్పాటవుతాయ్: ఆర్జేడీపై అమిత్ షా విమర్శలు

**బిహార్:** ఆర్జేడీ అగ్రనేత, బిహార్‌లో మహాకూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తేజస్వి బిహార్ ముఖ్యమంత్రి అయితే, రాష్ట్రంలో మూడు కొత్త శాఖలు ఏర్పాటు చేస్తారని, అందులో ఒకటి కిడ్నాపింగ్, రెండోది వసూళ్లు, మూడోది మర్డర్ మంత్రిత్వ శాఖ అని విమర్శించారు. ఆర్జేడీ పాలనలో బిహార్‌లో 'జంగిల్ రాజ్' మళ్లీ వస్తుందన్నారు.లాలు–రబ్రీదేవి 15ఏళ్ల పాలనలో బిహార్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. బిహార్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే జంగల్‌రాజ్‌ను ఎవరు తిరిగి తేలేరన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పుర్ సభలో పాల్గొన్న అమిత్‌షా ఆర్జేడీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌ను జంగల్‌రాజ్ నుంచి కాపాడేందుకు ఎన్డీయేను గెలిపించాలని కోరారు. నితీష్–మోదీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.'నితీష్–మోదీ కూటమి అధికారంలోకి వస్తే, వరదలు లేని బిహార్ కోసం ఒక కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటవుతుంది. మా ప్రభుత్వం బిహార్‌ను సురక్షితంగా, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా మార్చడానికి, దశాబ్దాలుగా ఉన్న సమస్యల నుంచి విముక్తి కల్పించడానికి కట్టుబడి ఉంది' అని అమిత్ షా ప్రకటించారు."లాలు–రబ్రీదేవి హయాంలో గోపాల్‌గంజ్ డీఎం కృష్ణయ్య హత్య జరిగింది. మళ్లీ లాలూ కుమారుడు సీఎం అయితే బిహార్‌లో 3 కొత్త మంత్రిత్వ శాఖలు ఏర్పాటవుతాయి. ఒకటి వసూళ్లు, కిడ్నాపింగ్, మర్డర్ శాఖలు ఏర్పాటవుతాయ్. మీరు(ప్రజలు) మోదీ–నీతీశ్ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే బిహార్‌ను వరదల నుంచి విముక్తి కల్పించే శాఖ ఏర్పాటవుతుంది." – హోం శాఖ మంత్రి అమిత్ షావారసత్వ రాజకీయాలపై విసుర్లులాలూ యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇద్దరూ తమ తమ వారసులను పదవుల్లో చూడాలని ఆశిస్తున్నారని అమిత్ షా విమర్శించారు. 'లాలూ యాదవ్ తన కొడుకును బిహార్ ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారు. సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారు. కానీ, ఈ రెండు పదవులు ఖాళీగా లేవు. బిహార్ ప్రజలు మరోసారి స్థిరత్వం, అభివృద్ధి కోసం నితీష్–మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమిని ఆశీర్వదిస్తారు' అని షా స్పష్టం చేశారు.ప్రధాని మోదీ భారతదేశాన్ని సురక్షితంగా, సంపన్నంగా మార్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించారని అమిత్ షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ సర్కారు ప్రారంభించిన సంక్షేమ పథకాలను షా హైలైట్ చేసారు. జీఎస్టీ తగ్గింపు బిహార్‌లోని లిచీ రైతులకు ఉపయోగపడుతుంద న్నారు. ముజఫర్‌పూర్‌లో రూ. 20,000 కోట్ల పెట్టుబడితో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు షా వివరించారు. మోదీ–నితీష్ పాలనలో రైలు ఇంజిన్‌ల ఎగుమతి, గయాజీలో ఇంజనీరింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రంగా బిహార్ అవతరించిందని షా చెప్పారు..




# మహాగట్‌బంధన్‌లో మహా పోరు సీఎం పోస్టును చోరీ చేసిన ఆర్జేడీ

**ఆరా:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం తారాస్థాయికి చేరుకుంటోంది. ఆరాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రచారం సాగించారు. విపక్ష మహాగట్‌బంధన్ పై విమర్శలు గుప్పించారు. మహాకూటమిలో తీవ్రమైన అంతర్గత పోరు నెలకొందని అన్నారు. తమ సీఎం అభ్యర్థిత్వాన్ని అంగీకరించాలంటూ కాంగ్రెస్ మెడపై ఆర్జేడీ కత్తిపెట్టి మరీ బెదిరించిందని విమర్శించారు. బిహార్ అస్థిత్వాన్ని ఆర్జేడీ–కాంగ్రెస్ నాశనం చేయాలనుకుంటున్నాయని, ఆ రెండు పార్టీల ఉద్దేశాలను ఓటర్లు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాకూటమి సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, ఆర్జేడీ నేతను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, అయితే కాంగ్రెస్ తలపై తుపాకీ పెట్టి మరీ సీఎం పోస్ట్‌ను ఆర్జేడీ చోరీ చేసిందని అన్నారు. ఆర్జేడీ–కాంగ్రెస్ మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయని, కాంగ్రెస్ డిమాండ్లు మహాగట్‌బంధన్ మేనిఫెస్టోలో చేటుచేసుకోలేదని చెప్పారు. ఎన్నికలకు ముందే ఆ పార్టీల మధ్య విద్వేషాలు చోటుచేసుకున్నాయని, ఎన్నికలు అయిన తరువాత ఒకరిపై మరొకరు తిరగబడటం ఖాయమని అన్నారు.మహాకుంభమేళాను లాలూ అవమానించారని, అయితే ఆయన హయాంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఎందరు హిందువులు మరణించా రో లెక్కలు కూడా చెప్పలేదని, అది పాపం కాదా అని మోదీ ప్రశ్నించారు. ఫ్యాక్టరీలకు తాళాలు వేసిన వాళ్లు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయగలరా అని నిలదీశారు. పాకిస్థాన్‌లో పేలుళ్లు జరిగితే కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి కంటిమీద కునుకు లేదని, ఇప్పటికీ పాకిస్థాన్, కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీ 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ నుంచి కోలుకోలేదని అన్నారు.బీహార్‌లో ప్రతి పౌరునికి మెరుగైన వసతుల కల్పనకు ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు. నాణ్యత కలిగిన రేషన్ బియ్యం నుంచి ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు కల్పించేందుకు తాము నిబద్ధతతో ఉన్నామని అన్నా రు. బీహార్ వేగాన్ని ఎవ్వరూ ఆపలేరని, ఈసారి భోజ్‌పూర్‌లో ప్రతి ప్రతి బూత్‌లో ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



# ఢిల్లీలో వాయు కాలుష్యంపై ప్రియాంకాగాంధీ ఆందోళన

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత పడిపోతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ సీఎంరేఖా గుప్తా ను ట్యాగ్ చేస్తూ పోస్టు పెట్టారు.బీహార్‌లో ఎన్నికల ప్రచారం అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చిన ప్రియాంక.. దేశ రాజధానిలో కాలుష్య పరిస్థితి చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా నాయకులందరూ కలిసి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ భయంకర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా మద్దతు ఇవ్వాలని రాజకీయ నేతలను కోరారు.ప్రతి ఏడాది ఢిల్లీ పౌరులపై ఈ విష వాయువులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పేర్కొన్నారు. శ్వాసకోస సమస్యలతో బాధపడేవారు, పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులతోపాటు తాము కూడా ఈ విష వాయువునే పీల్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై తక్షణమే జోక్యం చేసుకుని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# బడా వ్యాపారవేత్తల చేతిలో రిమోట్ కంట్రోల్‌గా మోదీ

**బిహార్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ భయప డటమే కాదు బడా వ్యాపారవేత్తల చేతిలో రిమోట్ కంట్రోల్‌గా మారారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బిహార్‌లోని బెగుసరాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ జీఎస్టీ అమలు, పెద్దనోట్ల రద్దు వంటి మోదీ సర్కార్ నిర్ణయాలు చిన్న వ్యాపారులను దెబ్బతీసి బడా పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చాయని వివరించారు. తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలను బలోపేతం చేస్తామని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగం వంటి సమస్యలను ఎత్తి చూపకుండా రీల్స్ చూస్తూ ఉండేలా ప్రధాని మోదీ యువతను ప్రోత్సహిస్తున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు."ప్రధాని మోదీ తనది 56 ఇంచుల ఛాతి అని చెప్పుకుంటారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న సమయంలో డొనాల్డ్ ట్రంప్ మోదీకి ఫోన్ చేశారు. మోదీ గాబరాపడ్డారు, భయపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయాలని ట్రంప్ చెప్పారు. రెండు రోజుల్లోనే నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశారు. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే ఇదే నిజం. నరేంద్రమోదీ అమెరికా అధ్యక్షుడు ఒక్కరికి మాత్రమే భయపడరు. మోదీ రిమోట్ కంట్రోల్ అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో ఉంది."



# జన్‌సురాజ్‌కార్యకర్త హత్యకేసు జేడీయూ మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ అరెస్ట్

**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల వేళ జన్‌సురాజ్ పార్టీకార్యకర్త దులార్‌చంద్ యాదవ్ హత్యకు గురవడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. జేడీయూ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ ను పోలీసులు అరెస్టు చేశారు.కాగా అనంత్ సింగ్ పట్నా జిల్లాలోని మొకామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జేడీయూ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. దులార్ చంద్ హత్య నేపథ్యంలో పోలీసులు సింగ్‌పై నిఘాఉంచారు. ఆదివారం తెల్లవారుజామున బార్హ్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అరెస్టు చేశారు. అనంత్ సింగ్ అనుచరులు మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ అనే మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించేందుకు పట్నాకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.మొకామాలో జన్‌సురాజ్ పార్టీ అభ్యర్థి పీయూష్ ప్రియదర్శి ప్రచారం చేస్తుండగా జేడీయూ కార్యకర్తలతో జేఎస్‌పీ కార్యకర్తలకు గొడవ జరిగింది. అదే సమయంలో పీయూష్ మామ, పార్టీ కార్యకర్త దులార్ చంద్‌పై కొందరు దుండగులు కాల్పులు జరిపారు. దాంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య నేపథ్యంలో ఆగ్రహానికి గురైన పీయూష్ మద్దతుదారులు ఆర్జేడీ అభ్యర్థి వీణా దేవీ కారుపై రాళ్లు రువ్వారు.కాగా ఈ మొత్తం వ్యవహారంపై నివేదిక సమర్పించాలని డీజీపీని ఎన్నికల సంఘం ఆదేశించింది. అల్లర్ల నివారణలో విఫలమయ్యారన్న కారణంపై పట్నా రూరల్ ఎస్పీ విక్రమ్ సిహాగ్‌ను బదిలీ చేసింది. మరో ముగ్గురు అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టింది.



# ఎన్నికల కమిషన్ హింసను సహించదు

**ఉత్తర్‌ప్రదేశ్ :** జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మద్దతుదారు దులార్ చంద్ యాదవ్ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ అరెస్టైన వేళ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ హింసను సహించబోదని తెలిపారు. బిహార్ ప్రజలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ఓటర్లు శాంతియుతంగా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో జ్ఞానేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బిహార్ ఎన్నికల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.'ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవా లి'"ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. హింసను ఎన్నికల కమిషన్ సహించదు. ఓటర్లు శాంతియుతం గా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఈసీ సిద్ధంగా ఉంది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 243 మంది రిటర్నింగ్ అధికారులు, అనేక మంది పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీ, ఎస్ఎస్పీ, పోలీసులు సిద్ధంగా ఉన్నారు. " అని జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించా రు.'ఈసీకి అందరూ సమానమే'ఎన్నికల కమిషన్‌కు పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ సమానమేనని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. "బిహార్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ తమదైన విధానంలో ఓటర్లను తమకు ఓటు వేయమని అడుగుతోంది. ఎన్నికల కమిషన్‌కు అధికార పార్టీ, విపక్ష పార్టీ రెండూ సమానమే. ఈసీ ఎప్పుడూ తటస్థంగా వ్యవహరిస్తుంది. సమర్థ వంతంగా జరుగుతాయి. యావత్ ప్రపంచానికే ఆద ర్శంగా నిలుస్తాయని ఆశిస్తున్నాను" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.



# బిహార్ ఎన్నికల్లో అత్యంత పేద అభ్యర్థులు

**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన నేతల్లో అత్యధికులు కోటీశ్వరులే. అయితే కొందరు సామాన్యులు సాహసం చేసి వీరితో తలపడుతున్నారు. స్థిర, చరాస్తులేవీ లేకున్నా, బలం, బలగం కలిగిన దిగ్గజ నేతలను ఢీకొంటున్నారు. కేవలం రూ.1,000, రూ.2,000, రూ.5,000 బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన పలువురు అభ్యర్థులు నవంబరు 6న తొలి విడత పోలింగ్ జరగనున్న పలు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. ఈ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ఎలా చేస్తున్నారు ? ప్రచార ఖర్చులకు నిధులను ఎలా సమకూర్చుకుంటున్నారు ఈ కథనంలో తెలుసుకుందాం.సామాన్యుల ఆత్మస్థైర్యంఅసెంబ్లీ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ అభ్యర్థి నామినేషన్ వేయడానికి రూ.10వేలను డిపాజిట్ చేయాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలను డిపాజిట్ చేసి నామినేషన్ వేయాలి. ఇంతకంటే తక్కువ రేంజులో ఆస్తులు, బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన పలువురు వ్యక్తులు ఆత్మస్థైర్యంతో నామినేషన్లు వేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వారంతా మేం సైతం ఎన్నికల ప్రచార బరిలోనూ దూసుకెళ్తున్నారు. తమతమ స్థాయిల్లో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.



# ఒకేసారి 2 యుద్ధాలతో ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటున్నారు భారత్‌పై పాక్ మంత్రి నిందలు

అఫ్గానిస్థాన్‌తో విభేదాలతో సతమతమవుతున్న పాక్ మరోసారి భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కింది. రెండు వైపుల నుంచీ యుద్ధాలతో తమను భారత్ ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటోందని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆరోపించారుతమ దేశ తూర్పు, పశ్చిత సరిహద్దుల్లో యుద్ధాలను మొదలెట్టి తమకు తీరిక లేకుండా చేయాలని భారత్ భావిస్తోందని మంత్రి ఖవాజా ఆరోపించారు. భారత తరపున అఫ్గానిస్థాన్ యుద్ధం చేస్తోందని మండిపడ్డారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ పాక్ తూర్పు వైపున ఉన్న సరిహద్దు నుంచి ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. మరోవైపు, పశ్చిమాన ఉన్న అఫ్గానిస్థాన్‌తో కూడా పాక్‌కు పొసగట్లేదు. ఇటీవల సరిహద్దు వెంబడి ఇరు దేశాల దళాల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. ప్రస్తుతం రెండు దేశాలు కాల్పుల విరమణ పాటిస్తున్నా పరిస్థితి మాత్రం నివురు గప్పిన నిప్పులాగానే ఉంది.ఈ నేపథ్యంలో మంత్రి ఖవాజా ఆసిఫ్ అఫ్గానిస్థాన్‌పై కూడా మండిపడ్డారు. అష్రాఫ్ ఘనీ కాలం నుంచీ అఫ్గానిస్థాన్ భారత్ తరపున తమపై యుద్ధం చేస్తోందని అన్నారు. ఈ విషయంపై ప్రపంచమంతా స్పష్టత ఉందని అన్నారు. అవసరమైతే ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా చూపిస్తా మని అన్నారు. తూర్పు, పశ్చిమ సరిహద్దుల్లో ఘర్షణ లతో తమను నిత్యం తికమకపెట్టాలనేదే భారత్ వ్యూ హమని ఆరోపించారు.అఫ్గానిస్థాన్‌తో ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై కూడా మంత్రి ఖవాజా స్పందించారు. ఖతర్, తుర్కియే మధ్యవర్తిత్వం వహించాయని అన్నారు.గతంలో కూడా పాక్ మంత్రి ఖవాజా భారత్‌పై ఇవే తరహా ఆరోపణలు చేశారు. భారత్ చెప్పినట్టల్లా అఫ్గాన్ నాయకత్వం ఆడుతోందని అన్నారు. ఈ తోలుబొమ్మలాటను భారత్ నియంత్రి స్తోందని చెప్పారు. అయితే, తూర్పు, పశ్చిమ తీరాల నుంచి భారత్ రెచ్చగొట్టే యుద్ధాలకు ఉన్నామని కూడా చెప్పుకొచ్చారు.



సోమవారం,
నవంబర్ 03, 2025
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# జూనియర్ డాక్టర్ల కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షునిగా హైదరాబాద్ కు చెందిన డాక్టర్ లోకేశ్వర్**



**హైదారాబాద్ :** తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆదిలాబాద్ జూనియర్ డాక్టర్ల అధ్యక్షునిగా హైదారాబాద్ కు చెందిన డాక్టర్ లోకేశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్స్ సభ్యులు తెలిపారు. గత సంవత్సర అధ్యక్షుని పదవీకాలం పూర్తి కావడంతో కొత్తవారిని ఏకాగ్రహంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లోకేశ్వర్ మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ల సమస్యలు పెరిగిపోయాయని తెలిపారు తన వంతుగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్షుడు డాక్టర్ ఏ లోకేశ్వర్ తో పాటు ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నిఖిల పెరికే, డాక్టర్ షణ్ముక్ కె. ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ సాహితీ తదితరులు ఉన్నారు. నూతన కార్యవర్గానికి కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు.


# ఇసుక అక్రమ రవాణా టిప్పర్ సీజ్, డ్రైవర్, ఓనర్ రిమాండ్




**రాజన్న సిరిసిల్ల 03,:-**ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్ డ్రైవర్‌తో పాటు, వాహన యజమానిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం ఉదయం బోయినపల్లి మండలం విలాసాగర్ కుర్మ సంఘం భవనం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా టి ఎస్ –02–యూ ఏ –5496 నంబర్ గల టిప్పర్ లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా గుర్తించి, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ?పోలీసులు టిప్పర్ డ్రైవర్, కరీంనగర్ జిల్లాకు చెందిన దూరశేటి శ్రీనివాస్ ను అరెస్ట్ చేశారు. అలాగే, ఇసుక అక్రమ రవాణా చేయమని ఆదేశించిన టిప్పర్ యజమాని అయిన అవుదారి రవీందర్ పై కూడా కేసు నమోదు చేశారు. చట్ట ప్రకారం ఈ ఇద్దరిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ?ఈ సందర్భంగా బోయినపల్లి ఎస్.ఐ. రమాకాంత్ మాట్లాడుతూ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన నిఘా ఉంచామని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# మండల సమాఖ్య సంఘాల నిర్వహణ పై అవగాహన సమావేశం






**కొడిమ్యాల .**కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన ఆదివారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజున జరిగిన సమావేశానికి సీని యర్ సిఆర్పీలు, రేణుక,, సహన అన్ని గ్రామాల నుండి వచ్చిన అధ్యక్షులకు, మం డల సమాఖ్య సమావేశాలు ఎలా జరుపుకో వాలి, లావాదేవీల వివారాల నమోదు, గ్రామ స్వయం సహాయక సంఘాల మీటింగ్ ల పై అవగ హన కల్పించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎపియం మల్లేశం, సీసీలు శ్రీనివాస్, విరాకుమార్, మరియా, కమలాకుమారి, స్వరూప, అకౌంటెంట్ సుకన్య అన్ని గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# జగిత్యాల అగ్నిమాపక సిబ్బందిని అభినందించిన ప్రజలు

**-ప్రాణ నష్టం జరగకుండా కాపాడిన జగిత్యాల ఫైర్ ఆఫీసర్ కృష్ణకాంత్ టీం**



**జగిత్యాల జిల్లా** మేడిపల్లి మండలం మోహన్ రావు పేటలో ఆదివారం పెట్రోల్ బంకు సమీపంలో మహేంద్ర బుల్లోరా వాహనం ఉల్లిగడ్డల లోడుతో నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తూ పెట్రోల్ బంక్ లో ఆపి రెస్ట్ తీసుకుండగా ఒక్కసారిగా ఇంజన్ నుంచి మంటలు రావడం గమనించి జగిత్యాల అగ్నిపక కేంద్రంకు సమాచారం అందించగా వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి కెమికల్ ఫోమ్ తో మంటలని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదం నుంచి తప్పించినారు. వాహనం పూర్తిగా కాలిపోగా దాదాపు 5 లక్షల వరకు నష్టం జరిగింది. ఈ అగ్ని ప్రమాదం లో పెట్రోల్ బంకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా కాపాడినారని పెట్రోల్ బంక్ యజమాని, ప్రజలు అగ్నిమాపక సిబ్బందిని అభినందించినారు. ఇందులో జగిత్యాల ఎస్ ఎఫ్ ఓ ఏ కృష్ణకాంత్, ఏ ఎల్ ఎఫ్ ఎఫ్ ఏ. మల్లేశం, ఎఫ్ ఎఫ్ టి బి. ప్రణయ్ కుమార్, ఫైర్ ఫైటర్స్ పి సంతోష్, ఎం. కార్తీక్, వి. గంగేష్ , ఎండీ. రఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

# పదిమంది కడుపు నింపడమే మా లక్ష్యం

**- ఆకలి అనే పేదవాడికి ఒక్కపూటైన అన్నం పెడతాం**

**- 1654 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు**










**వేములవాడ 02.:-**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1654 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. నేటి అన్నదాతలుగా కార్తీక ద్వాదశి సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు తనపర్తి సంధారాణి కుటుంబ సభ్యులు, శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత, ప్రతాప స్వప్న సంపత్, నగుబోతు రవీందర్ జ్యోతి, గణాచారి మఠం శైలజ సాంబశివు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర, శిరీష సాయిచంద్ర, శర్వాణి రవిచంద్ర, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్ పాల్గొన్నారు.

# అంతా ఆమె ఇంటికి వెలుగై

**- ఏ కుటుంబానికైనా మూలస్తంభాలు గృహిణులే**

**- నేడు జాతీయ గృహిణుల దినోత్సవం**






**వేములవాడ 03,:-**
సెలవు ఎరుగని శ్రామికురాలు, జీతం తీసుకోని కార్మికురాలు, అన్నీ తానై నడిపించే యజమానురాలు గృహిణి. ఒక ఇంట్లో ఉండే సభ్యులంతా ఎలా నడుచుకున్నా ఆ ఇంటికి, ఆ ఇంట్లో ఉండే సభ్యులకు ఎటువంటి ఇబ్బందీ ఉండదేమో కానీ ఆ ఇంటి గృహిణి మాత్రం ఒక్క పూట ఏమీ పట్టనట్టు ఉంటే మాత్రం ఆ ఇంటిల్లిపాదీ ఎంతో ఇబ్బంది పడతారు. జాతీయ గృహిణుల దినోత్సవం నవంబర్ 3 న, జరుపుకుంటారు. ఇంట్లో గృహ కార్యాలు నిర్వహించే, పిల్లలను, కుటుంబాన్ని చూసుకునే గృహిణిల నిరంతర కృషిని, త్యాగాలను గుర్తించి, వారికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆమె గృహ నిర్వహణ, పిల్లల సంరక్షణ, వంట చేయడం, ఇంటిని శుభ్రంగా ఉంచడం, కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చడంలో, వారి ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల శ్రద్ధ వహించడం,వారి అభివృద్ధికి సహాయపడటం, ఇంటి పనులను సమయానికి పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోవడం, ఇంటి బడ్జెట్ ను సరిగా వినియోగించడం లో కీలకపాత్ర పోషిస్తుంది. గృహిణి బహుముఖ ప్రజ్ఞాశాలి. గృహిణిగా ఉండి తన కుటుంబం బాగోగులు చూసుకుంటే భవిష్యత్తులో కుటుంబ సభ్యులు ఉన్నత స్థానానికి చేరుకుంటే ఆ గొప్పతనం ఆ ఇంటి గృహినిదే. అలా కాక ఉద్యోగం పేర కుటుంబాన్ని వదిలేస్తే భవిష్యత్తులో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. అందుకే గృహిణిగా ఇంటి బాధ్యతలు నిర్వర్తించే మహిళలు ఉద్యోగం చేసే మహిళలకు ఏ విషయంలోనూ తీసిపోరన్నది మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం. గృహిణిగా ఉండటం కష్టం కాదు ఇష్టం అన్న దృష్టితో ఆలోచిస్తే ఉద్యోగిగా కంటే గృహిణి గా మరింత ఎక్కువ ఆనందాన్ని అనుభవించవచ్చు. చదువులో ఎంత రాణించినా, ఏ హోదాకు ఎదిగినా ,ఉన్నత స్థానాన్ని అందుకొన్నా, ఒక మహిళకు గృహిణిగా ఉన్న బాధ్యత ముందు అవన్నీ చిన్నవే. భర్త అవసరాలు తీర్చి, పిల్లల ఆలనా పాలనా చూస్తూ, పెద్దలను సముదాయిస్తూ, ఇంటిని చక్కబెట్టుకుంటూ, ముందుకు సాగాలి. ఇంట్లో వాళ్లకు ఏ సమయానికి ఏమి కావాలో చూసుకోవడమే ప్రధాన విధిగా గృహిణి రోజులు గడుపుతుంది. ఆమె చేసే ఇంటి పనులను ఆర్థికంగా లెక్కగడితే పురుషుల సంపాదన దిగదుడుపే. అందుకే ఇంటికి వెలుగు ఇల్లాలు అనే నానుడి. అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ బాధ్యతల బరువును మోస్తూనే ఉంటుంది. ఇక వివిధ పదవుల్లో ఉద్యోగాల్లో ఉన్న గృహిణులైతే అటు ఆ బాధ్యతలు ఇటు ఇల్లు చక్కబెట్టుకోవడంతోనే జీవితం సాగిపోతుంది. విజయవంతమైన పురుషుని వెనుక ఒక స్త్రీ ఉంటుందనేది మనందరికీ తెలుసు. కానీ దీనిని నిజం చేయడం అనేది ఆ గృహిని చేతిలో ఉంటుంది. ప్రతి వ్యక్తి విజయ వెనుక ఒక గృహిణి ఉంటుంది. గృహిణిలేని జీవితాన్ని ఊహించలేము. గృహిణులు ఉదయం నుంచి రాత్రి వరకు వంటగదిలో కుస్తీ పడుతూ, అలసిపోకుండా ఎన్నో పనులతో ఇంటిని తీర్చిదిద్దుతుంటారు. చాలామంది విద్యావంతులైన మహిళలు పరిస్థితుల కారణంగా ఇంటికి పరిమితమవుతారు. అంతమాత్రాన వారికి నైపుణ్యాలు ఉండవని కాదు. గృహిణులు తమ సమయాన్ని ఇంటి బడ్జెట్ నిర్వహణకు, ఇంటిని శుభ్రంగా ఉంచడానికి, పిల్లల చదువులకు, వారి అభివృద్ధికి కేటాయిస్తారు. ఏ కుటుంబానికైనా గృహిణులే మూలస్తంభం. గృహిణి కృషి వల్లనే మన ఇల్లు సుఖంగా ఉంటుంది. కుటుంబం ఒకటిగా ఉంటుంది. కుటుంబం కోసమే తాను వెలుగుతూ, కరుగుతూ తన జీవితాన్ని అర్పించే గృహిణుల త్యాగం వెలకట్టలేనిది. వెలకట్టలేని ఆ జీవితాలను మానవతావాదులుగా మనమే మనలో సగభాగం గా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలి. గృహిణుల శ్రమలో భాగస్వాములు కావాలి. కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉండాలి. సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్దపీట వేయాలి. తల్లిదండ్రులు , అత్తమామలు, భర్త పిల్లల పోషణలోనే గృహిణుల జీవితం గడిచిపోతుంది. దీంతో వీరి ఆరోగ్యం క్షమిస్తుంది. అందుకే మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఎందుకంటే మహిళల్లో ముఖ్యంగా గృహిణుల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఇంట్లో మహిళగా, గృహిణిగా అనేక సేవలు అందిస్తున్న మహిళల శ్రమను గుర్తించి ,గౌరవించాలి. బాలికలు, గృహిణులపై జరుగుతున్న దాడులు, అణచివేతలు, హింసలపై మనమందరం గళం ఎత్తాలి. మహిళా సాధికారతకు కృషి చేయాలి. చట్టాలు చేయడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేయాలి. ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణులకు, బాలికలకు అవగాహన కల్పించాలి. మహిళలు, బాలికలు, గృహిణుల భద్రత, రక్షణ కోసం వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు, మీడియా, పురుషులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అందరూ గ్రహించి కృషి చేయాలి. కుటుంబ విలువల ద్వారానే సామాజిక విలువలకు అంకురార్పణ. అది గృహిణులతోనే సాధ్యం. అందుకే గృహిణులను గౌరవిద్దాం, ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం. జాతీయ గృహిణుల దినోత్సవం కేవలం ఒక ప్రత్యేకమైన రోజు మాత్రమే కాదు. మన ఇంటి గృహిణిల ప్రేమ, కృషి మరియు త్యాగాలను గుర్తించడానికి గల ఒక అవకాశం. ఈరోజు మన ఇంటిని ప్రేమతో నింపే ఈ అద్భుత మహిళలకు మన కృతజ్ఞతలు తెలియజేద్దాం. గృహిణులను గౌరవిద్దాం. విలువలతో కూడిన ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం.

# వేములవాడలో ఫోక్ యూట్యూబ్ నిర్మాతల సమావేశం

**- సమస్యల పరిష్కారానికి హడక్ కమిటీ ఏర్పాటు**

**వేములవాడ 03,:-**
వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం తెలంగాణ ఫోక్ యూట్యూబ్ నిర్మాతల సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. వేములవాడకు చెందిన నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ఫోక్ యూట్యూబ్ నిర్మాతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ యూట్యూబ్ జానపద నిర్మాతలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నిర్మాతలను ఒకే వేదికపైకి తీసుకురావడం లక్ష్యంగా సంఘం ఏర్పాటు కోసం హడక్ కమిటీని నియమించినట్లు వెల్లడించారు. ఫోక్ నిర్మాతల హక్కులు, ఆదాయ స్థిరత్వం, ప్రతిభకు సరైన గుర్తింపు, యూట్యూబ్ మార్గదర్శకాల్లో వచ్చే మార్పులతో ఎదురవుతున్న ఇబ్బందులపై సంఘం బలమైన స్వరం కావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. నిర్మాతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ కొత్త సంఘం కీలక పాత్ర పోషించనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో రాజ నరేంద్ర, మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ), జెడీ సుమన్, రంగన్న, భోగి అశోక్, మహమ్మద్ రఫీ, రంగు అనిల్ గౌడ్, తాండ్రల



తిరుపతి, నాగం మురళి, దుర్గం మహేష్ గౌడ్, జోగుల వెంకటేష్, కత్తి మహేష్, సింగర్ నాగలక్ష్మి, పి ఎల్ రెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, డాక్టర్ నరేష్, సంటి రాజేందర్, సంతోష్, గంగా శ్రీకాంత్, భాను, హరీష్, తో పాటు పాల్గొన్నారు.

# మణుగూరులో ఉద్రిక్తత

- తెలంగాణ భవన్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి
- ఇందిరమ్మ భవన్‌గా మార్చిన కాంగ్రెస్ శ్రేణులు









**మణుగూరు:**పట్టణంలో ఆదివారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్ వద్దకు చేరుకొని ఆ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కార్యాలయంలోని ఫర్నిచర్‌ను బయటకు తీసి పెట్రోల్ పోసి తగలబెట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్‌స్టేషన్ సిబ్బంది రంగంలోకి దిగారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా, భారీగా చేరిన కాంగ్రెస్ కార్యకర్తల ఉధృతిని ఆపలేకపోయారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ భవన్‌లో ఉన్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణులను బయటకు పంపి, టీఆర్ఎస్ పార్టీ జెండాలను పీకి వేసి, కాంగ్రెస్ జెండాలను ఎగురవేశారు. అనంతరం 'ఎమ్మెల్యే పాయం నాయకత్వం వర్ధిల్లాలి జై కాంగ్రెస్' అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ నేతల కథనం ప్రకారం "ఈ కార్యాలయం ఒకప్పుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్మించిన ఇందిర భవన్. తరువాత ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో, దీనిని తెలంగాణ భవన్‌గా మార్చారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, తమ పార్టీ సొంత కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు. సంఘటనపై మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు నాగబాబు, అశోక్ రెడ్డి, సబ్ డివిజన్ పోలీసులు భారీ బలగాలతో చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి రుద్రంపూర్ బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం



**రుద్రంపూర్:** మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కొంతమంది కాంగ్రెస్ గుండాలు దాడి చేసిన ఘటనను రుద్రంపూర్ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాదరణ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గారు సర్వేల్లో ముందంజలో ఉండటాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోయిందని వారు విమర్శించారు. అసూయతో కాంగ్రెస్ కార్యకర్తలు కార్యకర్తలమన్నది మరిచి అచ్చం రౌడీల వలె బీఆర్ఎస్ కార్యాలయంలోకి చొరబడి ఫ్లెక్సీ లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై రుద్రంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహ నిరసన తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు బావు సతీష్ గారు మాట్లాడుతూ 'ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదు. ఇదేనా మీరు చెప్పే ఇందిరమ్మ రాజ్యం? ప్రజల మద్దతు కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ భయంతో భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటు," అని అన్నారు.ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన డిజిటల్ క్యాంపెయినింగ్ విజయవంతం కావడం, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రావాల్సిన నిధులు మళ్లింపుపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపు ఇవ్వడమే ఈ దాడికి నేపథ్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సొల్లా శ్రీనివాస్ , గూడెల్లి ముఖేష్, రవితేజ, సాయి చరణ్, తరుణ్ మన్సింగ్, తదితరు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు



**మణుగూరు:**స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఆడలేక మద్దెల మీద పడిన చందంగా జిల్లాకు రావలసిన నిధుల గురించి,

జిల్లాకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజాస్వామ్య బద్ధంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంటే.. వీటిని చూసి తట్టుకోలేక జిల్లాలోని మంత్రులు, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మణుగూరులోని తెలంగాణ భవన్ మీదకి

కాంగ్రెస్ గూండాలని పంపించి భౌతిక దాడులకు తెగబడటం సిగ్గుచేటన్నారు. పార్టీ ఆఫీసుని ధ్వంసం చేయడమే కాక కార్యకర్తల మీద కూడా దాడి చేశారని, దీనికి నిరసనగా జిల్లాలోని మండలాలలో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## 317 బాధిత ఉద్యోగులకు తక్షణ న్యాయం చేయాలని టీజీ ఎస్సీడిడి ఎం ఎస్ ఏ డిమాండ్



**నల్గొండ జిల్లా నవంబర్ 2 :**డీఎస్సీడివో, సూపరింటెండెంట్ పోస్టులకు వెంటనే అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి...జాక్ట్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్లుగా మార్పు చేయాలని కోరిన – రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ...

సోషల్ వెల్ఫేర్ శాఖలో ఖాళీలను వెంటనే నింపాలని ప్రభుత్వానికి డిమాండ్.. సూపరింటెండెంట్ పోస్టులకు గెజిటెడ్ హోదా కల్పించాలని సూచన...ఉద్యోగుల పెండింగ్ పిఆర్సీ, ఆర్థిక బకాయిలు చెల్లించాలని టీఎన్జీవో నాయకుల విజ్ఞప్తి...

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు 1:1 ప్రమోషన్ నిబంధన అమలు చేయాలని రణధీర్ డిమాండ్...టీజీ ఎస్సీడిడి ఎం ఎస్ ఏ ఫిఫ్త్ జోన్ కమిటీ ఏర్పాటు..ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కే.లత, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జైపాల్, కార్యవర్గ సభ్యులు విజయవర్ధన్ నియామక పత్రాలు అందుకున్నారు...

## కాలేయ ఆరోగ్యం కోసం 3 బెస్ట్ డ్రింక్స్ ఇవే..



కాలేయం శరీరంలో ఒక కీలకమైన భాగం, ఇది అతిపెద్ద అంతర్గత అవయవాలలో ఒకటి. ఇది జీర్ణక్రియ, రక్తాన్ని శుద్ధి చేయడం, శక్తిని నిల్వ చేయడం, విష పదార్థాలను తొలగించడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. కాబట్టి, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా ఈ డ్రింక్స్ తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి, ఆ డ్రింక్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

బీట్‌రూట్ రసం కాలేయ ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహాయపడుతుంది, ఎందుకంటే ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్స్ కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షిస్తాయి, అలాగే నైట్రేట్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. బీట్‌రూట్ రసం దానిలోని పోషక విలువలు, కొవ్వు తగ్గించే లక్షణాల వల్ల కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.కాఫీజిఫ్యాటీ లివర్ వ్యాధికి కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మితంగా కాఫీ తాగడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. కాఫీ కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించి, కాలేయంలో మంటను తగ్గించి, రక్షిత యాంటీఆక్సిడెంట్లను పెంచుతుందని నిపుణులు సూచిస్తున్నారు.గ్రీన్ టీగ్రీన్ టీ కాలేయానికి మేలు చేస్తుంది, ఎందుకంటే దీనిలోని యాంటీఆ క్సిడెంట్లు కొవ్వు పేరుకు పోవడాన్ని, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కొవ్వు కాలేయ వ్యాధి ) వంటి పరిస్థితుల నుండి రక్షణ లభిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిసున్నాయి.ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు





**అశ్వారావుపేట:** మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను కొందరు కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకొని నిరసన చేయడానికి మణుగూరు బయలుదేరిన అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిందని, నాయకులు రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారని నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు జిల్లాలోని మరుగున పడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ఖండిస్తూ పార్టీకి, పార్టీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నారనే భయంతో ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందని భయపడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రేగ కాంతారావు లేని సమయం చూసి పక్కా ప్రణాళికతో ముందు వేసిన పథకం ప్రకారమే మణుగూరు పార్టీ కార్యాలన్నీ ధ్వంసం చేశారని ఆరోపించారు. తక్షణమే ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వ్యక్తులను అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకుని మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. అరెస్ట్ అయిన వారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నియోజక వర్గ నాయకులు యుఎస్. ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నాయకులు దగ్గుమల్ల నరేంద్ర, నక్కా రాంబాబు, తాళం సూరి, ఆరేపల్లి గోవింద్, నందికోల వెంకన్న, సోమని రమేష్, అనుమాస చరణ్, బోనసీ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ జిల్లా 4వ మహాసభ ల ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఎస్. ఉపేందర్ రావు



**పాల్వంచ:**ఈనెల 18న పాల్వంచలో జరుగు పిడిఎస్‌యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు కార్యక్రమం పాల్వంచలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జిల్లా కార్యదర్శి డి.ప్రణయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పీడీఎస్‌యూ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఎస్.ఉపేందర్ రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల, ప్రజా సమస్యల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర పిడిఎస్‌యుకి ఉందని, ఎంతోమంది మేధావుల్ని, కార్యకర్తలను భవిష్యత్తు తరాలకు అందించిన ఒక పరిశ్రమ పిడిఎస్‌యు అని అన్నారు. 18న జరిగే మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు, పిడిఎస్‌యు మాజి నాయకులు రఘు, ఎస్.కె.ఉమర్, ఎన్.సంజీవ్, జక్కుల రాంబాబు, సాగర్,మోహన్ ఉపేందర్, రాజేష్ నరసింహారావు, ప్రస్తుత పిడిఎఫ్ నాయకులు జీవన్, వరుణ్, టి.లక్ష్మణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలను ఖండించండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు




**సత్తుపల్లి:**హత్య రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు.

రామారావు మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనేక ప్రజా ఉద్యమాలకు, రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన సామినేని రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా హత్యచేశారన్నారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామారావు బాధ్యతలు నిర్వర్తించారన్నారు. పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్‌గా రెండు సార్లు పనిచేసినట్లు గుర్తుచేశారు. మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ

సౌమ్యుడు, ప్రజలలో కలిసిపోయే మనిషిగా పేరు ఉన్న రామారావు అనేక ఉద్యమాలు నిర్వహించిన సందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమోదుల కృష్ణయ్య, తడికమళ్ళ చిరంజీవి, దూప్ సింగ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 144 సెక్షన్ అమలు

**మణుగూరు:**టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడితో మణుగూరు పట్టణంలో జరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో మణుగూరు పోలీసులు 144 సెక్షన్ అమలుపరిచారు. 144 సెక్షన్ అమల్లో రావడంతో నలుగురికి మించి కలిసి ఉన్నా, గుంపులు గుంపులుగా తిరిగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు తెలియజేశారు.

సోమవారం, నవంబర్ 03, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



తొర్రూరు :మండలంలోని మడిపల్లి శివారులోని సోమవరపు కుంట తండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాజ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని వాపోయారు. తండా నుండి మడిపల్లికి వరి ధాన్యాన్ని తీసుకు రావాలంటే గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మొంత తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి,తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో “దున్నపోతు”కు వినతిపత్రం అందజేత

- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు



కురవి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని “దున్నపోతు”కు వినతి అందిస్తూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నటువంటి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్ ఇవ్వకుండా వారిని భయందోళనకు గురి చేస్తున్నారు. కావున తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ మండల నాయకులు గణేష్, వాసు, వినయ్,జ్యోతి, సరస్వతి, మేఘన, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారా ఈ జాగ్రత్తలు తీసుకోండి



ఈ మధ్య కాలంలో చాలా మంది నడుము నొప్పితో ఎక్కువగా బాధపడుతూ ఉంటారు. మీరు కూడా అలానే నడుం నొప్పితో బాధపడుతున్నారా? అయితే, ఈ జాగ్రత్తలు తప్పకుండా తీసుకోండి. ఒక్కొక్కసారి నడుము నొప్పి చాలా విపరీతంగా ఉంటుంది. నడుం నొప్పి వచ్చినప్పుడు చిన్న పని చేయాలన్నా చాలా కష్టంగా ఉంటుంది. కొన్నిసార్లు లేవడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది. ఎక్కువసేపు కూర్చోవాలన్నా కూడా కష్టంగా ఉంటుంది. నడుం నొప్పి నుండి ఉపశమనం పొందడానికి ఇలా చేయండి.నడుము నొప్పి ఉంటే కదలడానికి, కూర్చోవడానికి కూడా కష్టంగా ఉంటుంది. కాబట్టి, రిలీఫ్ పొందడానికి యోగ, ఏరోబిక్, స్విమ్మింగ్ వంటివి చేయడం మంచిది. ఇలా చేయడం వల్ల నడుం నొప్పి తగ్గుతుంది. యోగ, స్విమ్మింగ్, వాకింగ్ లాంటి తక్కువ తీవ్రత ఉండే వ్యాయామాలని చేయాలని, ఎక్సర్సైజ్ చేస్తే కచ్చితంగా నొప్పి తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

వాపు ఒత్తిడిగా ఉన్నప్పుడు ఒక గుడ్డలో ఐస్ క్యూబ్స్ వేసి కాపడం పట్టడం మంచిదని కూడా చెబుతున్నారు. అంతేకాకుండా, హాట్ వాటర్ బ్యాగ్ని కూడా వాడొచ్చు. అలాగే, సరైన పోస్టర్లో నిద్రపోవడం కూడా చాలా ముఖ్యం. అలాగే, ఫిజియోథెరపీ చేయించుకోవడం, కాల్షియం సప్లిమెంట్స్ తీసుకుంటే కూడా నడుం నొప్పిని తగ్గిస్తుంది.

## రక్తం తక్కువగా ఉందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి.. ఎంతో ఫలితం ఉంటుంది..

రక్తహీనత సమస్య అనేది సహజంగానే చాలా మందికి వస్తుంది. స్త్రీలు, పురుషులు ఇద్దరికీ ఈ సమస్య ఉంటుంది. ముఖ్యంగా స్త్రీలు, చిన్నారులు ఈ సమస్య బారిన పడుతుంటారు. రక్తం తక్కువగా ఉండడాన్నే రక్తహీనత అంటారన్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే ఐరన్ లోపం ఇందుకు ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ఐరన్ లోపిస్తే శరీరం తగినంత ఎర్ర రక్త కణాలను తయారు చేయలేదు. దీంతో రక్తం వృద్ధి చెందదు. ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుంది. అయితే రక్తహీనత పెద్ద సమస్య కాదు. ఇందుకు డాక్టర్లు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే పలు రకాల ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల శరీరానికి ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తం తయారై రక్తహీనత



తగ్గుతుంది. రక్తం పెరిగేందుకు చిట్కాలు..రక్తహీనత సమస్య ఉన్నవారు ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు లోహాసవం, పునర్నవాది మండూరం, హారీతకీ చూర్ణం, కుమార్యాసవం వంటి మందులను వాడుకోవచ్చు. అలాగే పలు చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రక్తహీనత ఉంటే గోధుమలు, శాలి ధాన్యం, కందిపప్పు, మజ్జిగ, పాలు వంటి ఆహారాలను తీసుకుంటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే ధనియాలు 100 గ్రాములు, జీలకర్ర 100 గ్రాములు, వాము 50 గ్రాములు, కందిపప్పు 100 గ్రాములు, మిరియాలు 10 గ్రాములు కలిపి వేయించి పొడి చేయాలి. దీన్ని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తింటుండాలి. దీంతో మనం తినే ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఆకుపత్రి, రేగు గింజల ఉంటుంది.

## తండ్రిని కోల్పోయిన రెండు కుటుంబాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

- లకావత్ ఈర్య, శంకర్ ల మరణం బాధాకరం
- సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్
- ఈర్య కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యం,నెలసరి నిత్యవసర వస్తువులు, శంకర్ కుటుంబానికి రూ,, 4000/- అందజేసిన సమ్మి గౌడ్



కేసముద్రం :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెద్దమోరి తండాకు చెందిన లకావత్ మంగమ్మ భర్త లకావత్ ఈర్య ,లకావత్ శంకర్ లు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య ఈర్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఈర్య చిత్ర పటం వద్ద నివాళులర్పించి, అదేవిధంగా లకావత్తు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఇరువురి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఈర్య కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను,లకావత్ శంకర్ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక సహాయం అందజేశారు చిలువేరు సమ్మయ్య గౌడ్.సమ్మిగౌడ్ తనకున్న దానిలో కేసముద్రం మండలం లో ఇలాంటి ఎన్నో భీద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్న సందర్భాలను తండా వాసులు గుర్తు చేస్తూ స్మమ్మిగౌడ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ హుస్సేన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,మాజీ ఎంపీటీసీ బాలునాయక్,దోజర్ వెంకన్న,వెంకన్న,రెడ్యా, శ్రీను,శంకర్, ప్రవీణ్,యాకూబ్,కంటిపూడి అరుణ్,అందె గురువయ్య,బండారి ప్రభాకర్,శీలం యాకన్న, ఉదయ్ కుమార్, గంధసిరి నరేష్,యాకన్న,మంగ్యా ,నరేష్,ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## హాలో మాల చలో ఢిల్లీ సభను విజయవంతం చేయాలి

- మాల మహానాడు జాతీయ ఆశోద కార్యదర్శి భాస్కర్




తొర్రూరు :హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు మండలం కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ గారితో కలిసి భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని,

రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రయత్నించాడని, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైన
వారిని శిక్షించాలని అన్నారు.పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల, మహార్, అనుబంధ కులాల సర్వోముఖ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ..శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో 99, జీవో 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని,ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలని,దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా
అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, నాయకులు ఎనమాల అంజయ్య, ప్రభాకర్, రమేష్, రాము, ధర్మయ్య,అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ, రవి,విజయ్,మహేందర్, యాకూబ్,బన్నీ ఏకాంతం, అబ్బులు, రమేష్, వరుణ్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## తలనొప్పితో ఇబ్బంది పడుతున్నారా ఈ నీరు తాగితే వెంటనే ఉపశమనం

ఆయుర్వేదంలో అల్లం ఒక శక్తివంతమైన ఔషధం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, వికారం, వాంతులను తగ్గించడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిని వివిధ వ్యాధుల నివారణకు, చికిత్సకు ఉపయోగిస్తారు. అల్లం నీరు దగ్గు, జలుబు, ఫ్లూ, మలబద్ధకం, కీళ్ల నొప్పుల వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అల్లం రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, %ుామీు% లక్షణాలను తగ్గించడంలో కూడా తోడ్పడుతుంది. అల్లంలో ఐరన్, ప్రోటీన్, జింక్, రాగి, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి జీర్ణక్రియకు



సహాయపడతాయి, శరీరంలో మంటను తగ్గిస్తాయి.అల్లంను నీటిలో మరిగించి, రాతి ఉప్పు, కొన్ని చుక్కల నిమ్మకాయ రసం కలపండి. భోజనానికి ఒక గంట ముందు ఈ నీరు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అల్లం నీరు జలుబు, దగ్గుకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీర్ఘకాలిక కఫం కూడా తొలగిపోతుంది. గోరువెచ్చని అల్లం నీటిలో తేనె కలపవచ్చు లేదా నల్ల మిరియాలు, తులసిని నీటిలో కలిపి కషాయం తయారు చేసుకోవచ్చు. ఇది జ్వరం నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది.తలనొప్పి లేదా నిద్రలేమి సమస్య ఉంటే, అల్లం నీరు ఔషధంగా పనిచేస్తుంది. అల్లం మనస్సు, శరీరం రెండింటినీ ప్రశాంతపరుస్తుంది. తలనొప్పి, శరీర నొప్పి నుండి ఉపశమనం అందిస్తుంది.ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త బెల్లంతో కలిపి తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి



అల్లాన్ని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎక్కువగా మసాలా వంటకాల్లో వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అలాగే బెల్లాన్ని కూడా మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లం, బెల్లం మిశ్రమం మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త బెల్లంతో కలిపి తింటుండడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ మిశ్రమం పలు వ్యాధులను నయం చేస్తుంది. అనేక పోషకాలను అందిస్తుంది. అలాగే ఇన్ఫెక్షన్లు సైతం తగ్గేలా చేస్తుంది.శ్వాసకోశ సమస్యలకు..అల్లం, బెల్లం మిశ్రమాన్ని రోజూ తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గొంతు సమస్యలు సైతం తగ్గిపోతాయి. గొంతులో నొప్పి, మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ రెండింటి మిశ్రమం శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తుంది. చల్లని వాతావరణం లేదా చలి కాలంలో ఈ మిశ్రమాన్ని తినడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. చలి నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మిశ్రమంలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. దీన్ని తింటే శరీరానికి జింక్, సెలీనియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీని వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి.జీర్ణ వ్యవస్థకు..ఈ మిశ్రమం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణాశయ ఎంజైమ్లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థలోని వ్యర్థాలను సులభంగా బయటకు పంపుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ మిశ్రమాన్ని తింటే ఐరన్ అధికంగా లభిస్తుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తింటుంటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది.

స్త్రీల సమస్యలకు..స్త్రీలు నెలసరి సమయంలో ఈ మిశ్రమాన్ని తింటుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల కడుపు నొప్పి, అధిక రక్తస్రావం వంటి సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వచ్చేందుకు ఈ మిశ్రమం దోహదం చేస్తుంది. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తుంది. ఇలా అల్లం, బెల్లం మిశ్రమం మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. అయితే ఈ మిశ్రమం కొందరిలో అతి వేడిని కలిగించే అవకాశం ఉంటుంది. కనుక అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తినరాదు. అలాగే అలర్జీలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉండాలి. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ప్రశంసలు, సన్మానాలు బాధ్యతలను మరింత పెంచుతాయి - ఎస్ఈ ఇంజనీర్ చొల్లేటి బుచ్చి రెడ్డి



**కరీంనగర్** : ప్రశంసలు, గుర్తింపులు, సన్మానాలు మన బాధ్యతలను మరింత పెంచుతాయని వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ లయన్ చొల్లేటి బుచ్చి రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్‌లో ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎస్ఈగా పదోన్నతి పొందిన సందర్భంగా సన్మానం గ్రహించి మాట్లాడుతూ వృత్తి ఉద్యోగాలను అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు నీడ వలె వెంట వస్తుందని అన్నారు. తన ఉద్యోగపరంలో పలు జిల్లాల్లో ఉత్తమ ఇంజినీరుగా ప్రభుత్వ అవార్డులు పొందానని, అవార్డు తీసుకున్న ప్రతి సారి రెట్టించిన ఉత్సాహంతో సేవలు అందించి తృప్తిని మూటగట్టుకున్నానని తెలిపారు. ప్రవాసీ పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు, గౌరవ సభ్యులు కడారి అనంతరెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, సిహెచ్ రాజిరెడ్డి తదితరులు మాట్లాడుతూ సౌమ్యుడు, సద్గుణవంతుడు, నిజాయితీకి మారు పేరు అయిన చొల్లేటి బుచ్చి రెడ్డి గత 35 ఏండ్లుగా చేస్తున్న అమూల్య సేవలను కొనియాడుతూ త్వరలో ఛీఫ్ ఇంజనీర్ పదోన్నతి పొందాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు చొల్లేటి బుచ్చి రెడ్డి దంపతులను సముచితంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా ఎం ఎన్ రెడ్డి, వి. రవీందర్ రెడ్డి, కె. రవీందర్ రెడ్డి, జి జనార్దన్ రెడ్డి, వై యశ్వంత్ రెడ్డి, మూల ప్రభాకర రెడ్డి, పి. వెంకట్ రెడ్డి, స్వామి రెడ్డి, సిహెచ్ రమేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాళ్లబండి శంకర ప్రసాద్? రెడ్డి వందన సమర్పణ చేసారు.

## నేడు పటాన్ చెరులో నషా ముక్త భారత్ అభియాన్ సమావేశం



**పటాన్ చెరు** :మన దేశంలో డ్రగ్స్ వల్ల జరిగే ప్రమాదాల గురించి యువతకు, విద్యార్థు లకు అవగాహన కల్పించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నిర్ణయం తీసుకుందని పటాన్ చెరు డివిజన్ వీహెచ్ పీ ఇంచార్జి మధురనేని శేషాద్రి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోని ప్రతీ గ్రామంలో విహెచ్ పీ అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు. ప్రాంత సూచన మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం మన పటాన్ చెరు ప్రఖండలోని ముదిరాజ్ భవన్ ఫంక్షన్ హాల్ లో నేడు సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి, ముఖ్య వక్తగా బజరంగ్ దళ్ ప్రాంత సహ సంయోజక్ శ్రీకాంత్ పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి యువకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

## హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు** :పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నర్ర బస్తిలో గల హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానికులతో కలిసి హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హనుమాన్ దేవాలయం ఆధీనంలో గల భూమిలో భవనాన్ని నిర్మించి, ఆదాయం సమకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. మున్నూరు కాపు సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంఘం సీనియర్ నాయకులు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

**పటాన్ చెరు** :నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో కూడా తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయనను క్యాంపు కార్యాలయంలో నవ్య ది గ్రాండ్ కమిటి సభ్యులు కలసి తమ కాలనీకి తాగు నీటి సరఫరా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని నివాస ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 11వ తేదీన కాలనీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అక్కడికే అధికారులను పిలిపించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీ కమిటీ అధ్యక్షులు కే.వి రవీందర్, సభ్యులు వెంకటేష్, రాజేష్, వికాస్, మాజీ కమిటి బాధ్యులు బాబురావు, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం కార్తీక మాసం వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**అమీన్ పూర్** :పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్టపైన వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాసం వన భోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజ రయ్యారు. సమాజ సేవలో కుల సంఘాల పాత్ర మరింత బలపడాలని కోరారు. నియోజకవర్గం లో వీరశైవుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 30 లక్షల రూపాయల సొంత నిధులతో బీరంగూడ కమాన్ వద్ద మహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత అందిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు నర్సింలు, నియోజకవర్గ అధ్యక్షులు జగదీశ్, రుశ్వంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్య పరిరక్షణ

### (03 నవంబర్ : "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం" సందర్భంగా)

జీవుల ఉనికి ఉన్న భూమి ఉపరితలం, పైన ఉన్న గాలి, భూమి లోపలి భాగాలు కలిగిన భూభాగ ప్రాంతాన్ని "జీవావరణం లేదా బయోస్ఫియర్" అని పిలుస్తాం. నేలపై ఉన్న మట్టి, జలం, గాలి కలిసిన పొర కలిగిన ప్రదేశంలో జీవులు మనుగడ సాగిస్తాయి. సూక్ష్మ జీవుల నుంచి అతి పెద్ద జంతువులు, వృక్షాల వరకు అనేక రకాల జీవరాసులు కలిగిన ప్రదేశమే జీవావరణంగా పేర్కొన బడుతుంది. అతి ముఖ్యమైన వనరులకు జీవావరణం ఆలవాలం గా నిలుస్తున్నది. జీవావరణం ద్వారా ఆహారం, ఔషధాలు, నిర్మాణ వస్తువులు, ఇంధనాలు లభిస్తాయి. ఒక్క ఉప్పు తప్ప మిగిలిన అన్ని రకాల ఆహార పదార్థాలు జీవావరణం నుంచే లబిస్తాయి. పర్యావరణంలో జీవావరణం(బయోస్ఫియర్)తో పాటు జలావరణం(హైడ్రోస్ఫియర్),శిలావరణం(లిథోస్ఫియర్), వాతావరణం(అట్మాస్ఫియర్) అనబడే నాలుగు విభాగాలు ఉంటాయి.

అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం–2024 థీమ్:

యునెస్కో చొరవతో 2022లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 03 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ బయోస్ఫియర్ రిజర్వ్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2024 థీమ్‌గా "ప్రణాళికలో భాగం అవుదాం (హార్మనీ విత్ నేచర్ అండ్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్)" అను అంశాన్ని తీసుకొని

జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్య పరిరక్షణ

(03 నవంబర్ : "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం" సందర్భంగా)

జీవుల ఉనికి ఉన్న భూమి ఉపరితలం, పైన ఉన్న గాలి, భూమి లోపలి భాగాలు కలిగిన భూభాగ ప్రాంతాన్ని "జీవావరణం లేదా బయోస్ఫియర్" అని పిలుస్తాం. నేలపై ఉన్న మట్టి, జలం, గాలి కలిసిన పొర కలిగిన ప్రదేశంలో జీవులు మనుగడ సాగిస్తాయి. సూక్ష్మ జీవుల నుంచి అతి పెద్ద జంతువులు, వృక్షాల వరకు అనేక రకాల జీవరాసులు కలిగిన ప్రదేశమే జీవావరణంగా పేర్కొనబడుతుంది. అతి ముఖ్యమైన వనరులకు జీవావరణం ఆలవాలంగా నిలుస్తున్నది. జీవావరణం ద్వారా ఆహారం, ఔషధాలు, నిర్మాణ వస్తువులు, ఇంధనాలు లభిస్తాయి. ఒక్క ఉప్పు తప్ప మిగిలిన అన్ని రకాల ఆహార పదార్థాలు జీవావరణం నుంచే లభిస్తాయి. పర్యావరణంలో జీవావరణం(బయోస్ఫియర్)తో పాటు జలావరణం(హైడ్రోస్ఫియర్),శిలావరణం(లిథోస్ఫియర్), వాతావరణం (అట్మాస్ఫియర్) అనబడే నాలుగు విభాగాలు ఉంటాయి.

అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం–2025 ఇతివృత్తం:

యునెస్కో చొరవతో 2022లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 03 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ బయోస్ఫియర్ రిజర్వ్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ఇతివృత్తంగా "ప్రకృతితో సామరస్యం – సుస్థిరాభివృద్ధి" అను అంశాన్ని తీసుకొని కోల్పోయిన జీవ వైవిధ్యాన్ని పునఃప్రతిష్టాపన చేయడానికి పథక రచన, అమలుకు పూనుకోవడం తక్షణ అవసరంగా భావించాలి. జీవ వైవిధ్యానికి నెలవులుగా "జీవావరణ నిల్వలు లేదా బయోస్ఫియర్ రిజర్వ్(బిఆర్)" సేవలు అందిస్తున్నాయి. పలు రకాల జంతువులు, వృక్షాలకు చిరునామాలుగా జీవావరణ నిల్వలు పని చేస్తున్నాయి. మానవాళికి ఆర్థిక, సామాజిక సుస్థిరాభివృద్ధితో పాటు అరుదైన జీవరాశులను, అంతరించే దశలో ఉన్న జీవులను కాపాడడానికి జీవావరణ నిల్వలు ఉపకరిస్తున్నాయి. బయోస్ఫియర్ రిజర్వ్ ద్వారా అన్ని రకాల జీవజాతుల పరిరక్షణ, భూభాగాలను కాపాడడం, మానవుల కదలికలు, జీవవ్యవస్థలు, పర్యవేక్షణ, శిక్షణలు, విద్య లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.

భారత్‌లో 12 జీవావరణ నిల్వలు:

ప్రపంచవ్యాప్తంగా 136 దేశాల్లో 759 జీవావరణ నిల్వలతో 74.42 లక్షల చదరపు కిమీ విస్తీర్ణంలో విస్తరించగా ఆయా ప్రాంతాల్లో 275 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు. ఇండియాలో 60,000 చదరపు కిమీ విస్తీర్ణంలో 18 బయోస్ఫియర్ రిజర్వ్ ఉన్నాయి. ఈ 18 జీవావరణ నిల్వల్లో 12 మాత్రమే "మ్యాన్ అండ్ బయోస్ఫియర్ ప్రోగ్రామ్(ఎంఏబి)" అంతర్జాతీయ గుర్తింపును పొందాయి. వీటిలో ముఖ్యమైనవి నిలగిరి ప్రాంత రిజర్వ్, గల్ఫ్ ఆఫ్ మున్నార్, సుందర్‌బన్, నందా దేవి, నొక్రెక్, పచ్‌మర్హి, సిమిలిపాల్, అతనక్మార్, గ్రేట్ నికోబార్, అగస్త్యమాల, కంచన్ జోంగా, పన్నా అనబడే 12 ఉన్నాయి. జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్యం/జీవ వ్యవస్థలు కాపాడబడడం, సాంస్కృతిక వారసత్వం కాపాడడం, సమాజ సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వడం, స్థానిక ప్రజల జీవనశైలిని మెరుగుపరుచుకోవడం, అంతర్జాతీయ యంత్రాగం ఏర్పాటు చేయడం, శాస్త్రీయ పరిశోధనలు చేయడం, వాతావరణ సానుకూల మార్పులు, పర్యవేక్షణ, విద్య, శిక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.జీవావరణ నిల్వల్లో కోర్ ఏరియా, బఫర్ జోన్, ట్రాన్‌సిషన్ ఏరియా అను మూడు భాగాలు ఉన్నాయి.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని జీవ వైవిధ్యంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో బిఆర్‌ల ప్రాధాన్యాన్ని గుర్తించి "కున్మింగ్ – మాంట్రియేల్ గ్లోబల్ బిఆర్ ఫ్రేమ్‌వర్క్" నిర్దేశిత లక్ష్యాల సాధనలో ప్రభుత్వాలు, పౌర సమాజం, ఎన్‌జిఓలు ముందడు వేయాలి. బిఆర్ ప్రాంత ప్రజల భూమి హక్కులను కాపాడడం, మరి కొన్ని ప్రాంతాలను బిఆర్‌లుగా ప్రకటించి కాపాడడం, ఈ ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడం నిరంతరం జరగాలి. జీవకోటిలో ఓ చిన్న భాగం మానవాళి అని, అన్ని జీవజాతులు ఉంటేనే మానవుడి మనుగడని గమనించి రేపటి ఆరోగ్యకర భవిత కోసం నేటి నుంచే జాగిరత్త పడదాం, మనల్ని మనమే రక్షించుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## ఎంఐఎం మద్దతు లేకుండా బిహార్ లో ఎవరు ప్రభుత్వం ఏర్పాటు చేయలేరు

**సీమాంచల్ ను నితీష్ కుమార్, లాలు ప్రసాద్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి**
**ధనవంతులకు తప్ప పేదలకు చదువును దూరం చేశారు**
**ఉపాధి కోసం బిహారీలను వలస బాట పట్టించారు**
**కిషన్ గంజ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎంఐఎం నేత గులాం అహ్మద్**





**కరీంనగర్, నవంబర్ 02:**బిహార్ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే నూతనంగా ఏర్పాటు కాబోయే ప్రభుత్వంలో ఎంఐఎం మద్దతు లేకుండా ఎవరు కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అన్నారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, రెడ్ హిల్స్ కార్పొరేటర్ ఆరిఫ్ రిజ్వాన్ తో కలిసి కిషన్గంజ్ అసెంబ్లీ నియోజకవర్గంలో హలమాల, సింగియా కులమని, మోతిహారా గ్రామ పంచాయతీల పరిధిలో ఎంఐఎం పార్టీ అభ్యర్థి శంస్ ఆగాజ్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు లో ఎంఐఎం పార్టీ కీలకంగా మారనుందని, సీమాంచల్ అభివృద్ధి ధ్యేయంగా ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ అనేక రకాల సంపదలు ఉన్న బిహార్ రాష్ట్రాన్ని బీదల రాష్ట్రం గా ప్రస్తుత, గత పాలకులు మార్చారని, ఇక్కడ విద్యను ధనవంతుల పిల్లలకు వరంగా పేద పిల్లలకు శాపంగా మారిందని, ప్రస్తుత నితీశ్ కుమార్ సర్కార్, గతంలో లాలూ ప్రసాద్ యాదవ్ ల ప్రభుత్వాలు బీహార్ ను అందులో సింహాచలం నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. బిహార్ లో మౌళిక వసతులు, బీద, మధ్య తరగతి ప్రజలకు కనీస ఉమ్మడి ప్రణాళికతో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకల్పనలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బిహారీలు ఉపాధి వేటలో దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాలకు వలస వెళ్ళిపోతున్న దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. జెడ్ యు, బిజెపి కూటమి, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమికి వారుఆశించిన స్థాయిలో ప్రజా స్పందన లేదన్నారు. తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ బిహార్ లో ప్రతి రోజు 5బహిరంగ సభల్లో పాల్గొంటున్నారని, ఊహిచని విధంగా అనూహ్యమైన ప్రజా స్పందన లభిస్తుందన్నారు. సీమంచల్ ప్రజలు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీల సేవలను చూసి ఎంఐఎం వైపు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. సీమాంచల్ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో తమ ఎజెండా ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళుతున్నామని, గతంలో సింహాచలం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసిన నితీష్ కుమార్ లాలూ ప్రసాద్ యాదవ్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులుగా చేస్తున్నామని వివరించారు.

## బకాయిలు ఇవ్వకపోగా..విజిలెన్స్ దాడులు చేయడం ఏంటి ?

**- ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి**




**రామచంద్రాపురం** :కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని పట్టబద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ స్టేట్ ఆఫీస్ లో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక ఇబ్బంది పెట్టిందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా ఫీజు బకాయిలను విడుదల చేయడం లేదన్నారు. దాదాపు 1200 కోట్లలో, సమ్మె చేస్తామని ఉన్నత విద్యా సంస్థల సమైక్య ప్రకటిస్తే కేవలం 300 కోట్ల విడుదల చేసి మిగతావి దశలవారీగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వాళ్ల కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బడా కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ పేద విద్యార్థులపై లేదన్నారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. బకాయిలు ఇవ్వకపోగా ప్రైవేట్ కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉన్నత విద్య అందక దాదాపు 10 లక్షల పేద విద్యార్థుల జీవితాలు ఆగమ్యా గోచరంగా తయారయ్యాయనీ అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల సమైక్య చేస్తున్న సమ్మెకు తమ పార్టీ అధ్యక్షుడు ఇప్పటికే మద్దతు ప్రకటించారని, కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వాళ్ల సమ్మెకు బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## పెనుగంచిప్రోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటేష్ కుమారుడు కౌశిక్ అనారోగ్య కారణంగా హాస్పిటల్లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొనివారి నివాసానికి వెళ్లి ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్

**జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావుతో కలిసి వెళ్లి చిన్నారిని పరామర్శించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**








**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3**

పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, గ్రామంలోని బిపెనుగంచిప్రోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటేష్ కుమారుడు కౌశిక్ అనారోగ్య కారణంగా హాస్పిటల్లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని శనివారం వారి నివాసానికి ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావుతో కలిసి వెళ్లి చిన్నారిని పరామర్శించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావుబి తో ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఏలూరు శివాజీ,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బాత్తుల రామారావు, రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు మర్కపూడి గాంధీ,జిల్లా బిసి సెల్ ఉపాధ్య క్షులు చేని రాంబాబు,జడ్పిటిసి సభ్యురాలు వూట్ల నాగమణి,మాజి మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు,జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి యర్రంశెట్టి నాగబాబు,జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు,నియోజకవర్గ ఐటి వింగ్ కన్వీనర్ బండి రంజిత్,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాస్ రావు,మాజీ ఎంఎల్ఓ ఇటూరి వెంకట్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు రవి,గ్రామ ప్రధాన కార్యదర్శి బొజ్జా సాయి,వత్సవాయి మండల సోషల్ మీడియా కన్వినర్ ప్రత్తిపాటి నవీన్,మండల సోషల్ మీడియా వైస్‌ప్రసిడెంట్ దాసరి మోహన్, గ్రామ సోషల్ మీడియా కన్వినర్ దార గౌతమ్, అనిగండ్లపాడు నాయకులు దోసపాటి ప్రసాద్,యువజన విభాగం చేని మహైష్, , కంచి రాఘవులు, చేని శ్రీను, తూము సతీష్, తదితరులు...

# అక్రమ అరెస్టు ను ఖండిస్తున్న మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి

### ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నియోజకవర్గం

**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3**
జగయ్యపేట్ట పట్టణలో ని ఈరోజున ఒక పత్రిక ప్రకటనలో విడుదల చేసిన మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ లి లిఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా బీసీఎల్ అధ్యక్షులు మార్త.శ్రీనివాసరావు. సూచనల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు ఆదేశాలతో మాట్లాడుతూ మ నాయకులు లిమాజీమంత్రి జోగి రమేష్ ని అరెస్టు చేయటం అన్యాయమని



కల్తీ మద్యం కేసు ఆరోపణలో జోగి రమేష్ నిఅక్రమ అరెస్టు

చేసిన పోలీసులుతీవ్రంగా ఖండిస్తూన మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేనిలి కుమారి. ఎన్టీఆర్ జిల్లా లిబీసీ సెల్ ఉపాధ్యక్షుడు చేని రాంబాబు దంపతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై పోలీసులకు ఎందుకు వైసీపీ పార్టీ మీద కక్ష సాధింపులు పోలీసులకు కూటమి ప్రభుత్వం చెప్పినట్టు చేస్తున్నారు త్వరలోనే మీరు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది అస లు ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక తెలియజేలి రాజ్యంలో ఉన్నా మా పోలీసులకే తెలియాలి ప్రజలే చూస్తున్నారు త్వరలోనే మీకు బుద్ధి చెప్తారుఅని ఖండించిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ లిఉపాధ్యక్షులు చేని రాంబాబు అన్నారు త్వరలోనే ప్రజ లు బుద్ధి చెప్తారని అన్నారు ఈ విషయం ప్రజల గమనిస్తున్నారు

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు కుప్పేర్ల. నాగరాజు తులసి దంపతులు భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవాలయ పూజలు.



**ఏలూరు జిల్లా** భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవాలయ యువత పూజలు పూజలు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించిన ఆలయం వద్ద పూజలు నిర్వహిం చిన కొప్పెర్ల నాగరాజు తులసి దంపతులు బిమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించు కోవడం అలాగే పంచ రామాలయం క్షేత్రం దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు మల్లు వలస రాము గారు కొప్పెర్ల క్రిష్ణయ్య గారు సత్యనారాయణ ధనలక్ష్మి గారు కాంతారావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఛ

# అనిగండ్లపాడు గ్రామంలో 2,57,178 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3**
పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన పలువురు ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. అనంతరం ఆ చికిత్స ఖర్చులకు సంబంధించి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం, మొత్తం ?2,57,178 (రెండు లక్షల యాభై ఏడు వేల నూరా డెబ్బై ఎనిమిది రూపాయలు) ఆరుగురికి మంజూరు చేసింది. ఈ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అనిగండ్లపాడు గ్రామంలోని బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.

చెక్కులు అందుకున్న వారు:
చెరుకుపల్లి రాధమ్మ – ?31,278
చెరుకూరి శ్రీనివాసరావు – 25,900
చింత వీరయ్య – 40,000
బేరి నారాయణ – 30,000
గంధసిరి రిషిత – 40,000



భూక్య రూపాదేవి – ?90,000
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ,"ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో సహాయకారిగా



మారింది. ప్రజల కష్టసుఖాల్లో నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. మీ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తాను," అని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అనిగండ్లపాడు గ్రామ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాంతం పాలెం లో శ్రీముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో సామూహిక వన భోజనాల కార్యక్రమాలు పాల్గొన్న శాసనసభ్యులుసొంగా రోషన్ కుమార్.





**ఏలూరు జిల్లా ప్రతినిధి2:**చింతలపూడి మండలం కాంతంపాలెం లో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో సామూహిక వనభోజనాల కార్యక్రమం లో పాల్గొని అమ్మవారికి పూజలు అర్పించి వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ , ఆయన తో పాటు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా తులసీ దామోదర కళ్యాణం

**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3** పవిత్ర కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకుని ఆదివారం రోజున సాయంత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ తులసి దామోదర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు శాస్త్రోత్తకం గా, వేద మంత్రోచ్చారణలతో తులసి దామోదర కళ్యాణ మహోత్సవం నిర్వహించగా, కన్నుల పండుగగా సాగింది. వేడుకల్లో పాల్గొన్న అశేష మహిళా భక్తులు తులసి, ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి, దీపాలు వెలిగించారు. కార్తీక మాసంలోని క్షీరాబ్ది ద్వాదశి నాడు శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించే తులసి దామోదర కళ్యాణం సంతానాభివృద్ధి, ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని ప్రసాదిస్తుందని ఇక్కడి వచ్చే మహిళా భక్తుల విశ్వాసం.కళ్యాణం సందర్భం గా ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనం అందించి, పెళ్లి తలంబ్రాలను భక్తులకు ఇచ్చారు.



# కాలజ్ఞానికాలజ్ఞాని సంఘసంస్కర్త... శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు.. సంఘసంస్కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు

### తోలేటి శ్రీకాంత్... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు..... ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నియోజకవర్గం

**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3**
విజయవాడ డివిజన్ పరిధిలోని ఈరోజు న విజయవాడలోని వారి కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి 2.11.2025 ఈరోజు కాలజ్ఞాని సంఘసంస్కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 417 వ జయంతి సందర్భంగా తోలేటి శ్రీకాంత్ విజయవాడలోని వారి కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి... ఆయన మాట్లాడుతూ ప్రపంచాని కి భూత భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞానాన్ని అందించి మానవులం దరూ కులమతాలకు అతీతంగా మెలగాలని ప్రబోధించిన మహనీయులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు ... సమాజంలో ఉన్నటువంటి వివక్షను పారద్రోలి కులమత, ప్రాంత,వర్గ, వర్ణ విభేదాలు లేకుండా మానవులందరూ



సన్మార్గంలో పయనించాలని ఆయన బోధనల ద్వారా ప్రచారం చేసినటువంటి భగవత్ స్వరూపులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు అని అన్నారు 400 సంవత్సరాల క్రితమే సమాజంలో అందరూ సమానమేనని చాటి చెప్పిన సామాజిక తాత్వవేత్త అన్నారు భవిష్యత్తులో జరగబోయేటువంటి పరిణా మాలన్నీ కూడా కాలజ్ఞానంతో అందించి భవిష్యత్తులో జరగబోయే టువంటి వింతలు విశేషాలు అన్నీ కూడా ముందుగానే



చెప్పినటువంటి మహా తత్వవేత్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు అని అన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రబోధన లు అనుసరించి వారి యొక్క ఆశయాలను మనందరం కూడా ముందుకు తీసుకు వెళ్లాల్సినటువంటి అవసరం ఉందని తెలిపా రు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర నాయకులు జవ్వాది సుదీర్ , బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు ముందూరి సత్యవతి ,పూసులూరి ప్రసాద్, బీసీ నాయకులు ప్రసాద్ యాదవ్,శోభనబాబు, పాల్గొన్నారు

# వైయస్సార్సీపి పార్టీ ఎన్టీఆర్ జీల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు గా చేని రాంబాబు నియామకం.



**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3** జగయ్యపేట్ట నియోజక వర్గం నుంచి ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు జగయ్యపేట్ట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నియోజకవర్గం నుంచి పెనుగంచిప్రోలు గ్రామం పొందిన మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింన రాష్ట్ర రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మయువ కిషోర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కి మరియు జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కి. ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మార్తా శ్రీనివాసరావు కి అభివందన తెలియజేసిన నూతనంగా పదవి చేపట్టిన ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు జిల్లా బీసీ నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు రాష్ట్ర నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభివందల్లో తెలియజేశారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మాకు అప్పజెప్పిన న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ పార్టీ కోసం పార్టీ శ్రేయస్ కోసం రానున్న స్థానిక సంస్థ ఎంపీటీసీలు జడ్పిటిసిలు పంచాయతీ వార్డు మెంబర్లని 2029 లో రామన్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పార్టీ కోసం ప్రతిష్టంగా పనిచేస్తానని వారికి హామీ ఇచ్చారు

# టిడిపి సభ్యులు రెండు కుటుంబాలకు రూ.10లక్షల ప్రమాద బీమా....

### మంజూరు ఉత్తర్వులు కుటుంబ సభ్యులకు అందచేసిన ఎమ్మెల్యే కాలవ.....

**రాయదుర్గం, నవంబర్ 02:**పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.ఐదు లక్షలు నేరుగా ఆ కుటుంబ సభ్యుల అకౌంట్లో పార్టీ జమ చేయించిందన్నారు. రాయదుర్గంలోని తన స్వగృహంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు బీమా మంజూరు ఉత్తరాలను అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి వంద రూపాయల ప్రమాద



బీమా ప్రీమియంను పార్టీనే చెల్లించడం జరుగుతోందన్నారు. డి

హీరేహాల్ మండలం కుడ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న ఓ ప్రమాదంలో మరణించారన్నారు. దాంతో ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. అదే మండలానికి చెందిన నవీన్ కుమార్ అనే మరో సభ్యుడి మరణంతో ఆ కుటుంబం కూడా ఆర్థిక సమస్యలతో సతమతమవు తోందన్నారు.లక్ష్మన్న భార్య లక్ష్మీనారాయణమ్మకు, రూ. 5 లక్షలు, నవీన్ కుమార్ తరఫున లావణ్య కు రూ.5లక్షలు ప్రమాద బీమా మంజూరు అయిందన్నారు. ఇరువురి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కష్టకాలంలో ఆత్మస్థైర్యంతో ఆ కుటుంబాలు నిలబడటానికి ఈ మొత్తం ఉపయోగపడుతుందని అభిప్రాయ పడ్డారు. పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం

### ఎన్టీఆర్ జిల్లా /జగ్గయ్యపేట నియోజకవర్గం






**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 3 :**జగయ్యపేట్ట మండలం బండపాలెం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండి రంజిత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శులు మాతంగి నాగబాబు, వేముల మల్లేశ్వరరావు, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగరావు, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, మండల మహిళా విభాగ అధ్యక్షురాలు కాసరగడ్డ సీతమ్మ, మండల కార్యదర్శి మందడపు జగదీష్, కాసరగడ్డ వెంకటేశ్వరరావు,మైలా రామకృష్ణ, నల్లాని సుబ్బారావు, తాళ్లూరి చెన్నయ్య, బండి సిద్దయ్య , గుండాబత్తిన వెంకటస్వామి, కోమెర కృష్ణ, బోల్లెద్దు అప్పారావు, నెమలి రవీంద్ర, మార్కపుడి భూషణం, నెమలి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కాకినాడ జిల్లా నవంబర్ 2,**:నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా నూతన ఉత్సాహంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని యోగా శిక్షకులు పీ. పార్థసారథి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రాచీన భారతీయ సంప్రదాయం మనకు ఇచ్చిన అమూల్య సంపద యోగ అని అన్నారు .దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి యోగాసనాల ద్వారా ఉపశమనం కలుగుతుంది అన్నారు .ఆరోగ్యకర జీవనంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు .యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే గాక నిద్రలేమి, మానసిక ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులను తగ్గించడంలో సహాయపడతాయని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ , బుద్ధరాజు సత్యనారాయణరాజు, కుమార్ యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా గండేపల్లి

**నవంబర్ 2 :** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో మండల సీనియర్ నాయకులు మేడి మండల సీనియర్ నాయకులు మేడిబోయిన శ్రీను తండ్రి మేడి బోయిన గోవిందరాజులు(అబ్బులు ) మొదటి సంవత్సరీక



కార్యక్రమానికి హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా అబ్బులు గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో అంకం ఓం కృష్ణ, గంధం వెంకన్నబాబు (కాపు ),గోన శివ,అడబాల సత్తిబాబు,ఎంపీటీసీ దొడ్డా శ్రీను,ఆచంట శ్రీనివాస్,మాదారపు వీరబాబు,ఎరమళ్ళ రాజు, తిరుదిల్లు వీరన్న,కురుమల్ల నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

# కే టి ఎస్ డిగ్రీ కళాశాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే మరియు పంపిణీ కార్యక్రమం.....




**రాయదుర్గం ప్రతినిధి నవంబర్ 02:** పట్టణ సమీపంలోని కేటీస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం 6వ రోజు ఆదివారం కార్యక్రమంలో భాగంగా తుమ్మగట్ట మండలం లోని 75- వీరాపురం గ్రామం నందు వాలంటీర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పెద్ద ఎత్తున తులసి, బొప్పాయి, వేప, సరుగుడు మొత్తం 350 మొక్కలను ఇంటింటికి తిరిగి అందజేసి మొక్కలు పెంచవలసిన అవసరాన్ని తెలియజేశారు. పాఠశాల అందాన్ని పెంచడంలో భాగంగా సిమెంటు కుంపట్లలో అందమైన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. నారాయణ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో ఎండను సైతం అధికమించి వాలంటీర్లు చక్కగా పనిచేసి విజయవంతం చేసారన్నారు. కార్యక్రమానికి అవసరమైన మొక్కలు అందజేసిన డిప్యూటీ రేంజర్ ఫారెస్ట్ ఆఫీసర్ దీపా మేడమ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, మరియు తిప్పే రుద్ర , వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటి ఉత్సాహ పరిచారు. కళాశాల అధ్యాపకులు కిరణ్ జక్కల, విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ,నాగరాజా రెడ్డి, చంద్రశేఖర్, ప్రశాంత్, వాచ్మెన్ గంగన్న,అటెండర్ రాజేంద్ర మరియు లక్ష్మీ తదితరులు శిబిరాన్ని సందర్శించి వాలంటీర్లను అభినందించారు.

# దంచేసిన సుందర్ సిరీస్ సమం చేసిన భారత్




పొట్టి సిరీస్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. గెలవక తప్పని మ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టింది. కంగారులు నిర్దేశించిన 187 పరుగుల ఛేదనలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24), తిలక్ వర్మ(2 9)లు దూకుడుగా ఆడారు. నాథన్ ఎల్లిస్ మూ డు వికెట్లు తీసినా ఆసీస్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్). డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన వాషీ.. జితేశ్ శర్మ(22 నాటౌట్) జతగా ధనాధన్ ఆడి అద్భుత విజయాన్ని అందించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షార్పణం కాగా.. ఇరుజట్లు చెరొక విజయంతో 1-1తో సమంగా ఉన్నాయి.ఆసియా కప్ ఛాంపియన్‌గా తొలి టీ20 సిరీస్ ఆడుతున్న భారత జట్టు విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండో మ్యాచ్‌లో పేస్‌కు పడిపోయిన టీమిండియా ఈసారి పక్కా వ్యూహంతో ఆసీస్‌ను దెబ్బకొట్టింది. విజయంతో సిరీస్‌లో ముందంజ వేయాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలకు చెక్ పెట్టింది.ఎల్లిస్ దెబ్బతీసినా.మూడో టీ20లో ఆస్ట్రేలియాను కట్టడి చేసిన భారత్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(25) సిక్సర్లతో దడ పుట్టించాడు. తొలి ఓవర్లోనే సిక్సర్ల్ బాదిన అభిషేక్.. సీన్ అబాట్ వేసిన రెండో ఓవర్ చివరి మూడు బంతులను 4, 6, 4 గా మలిచాడు. అయితే.. రెండో టీ20లో హేజిల్‌వుడ్ మాదిరిగా నాథన్ ఎల్లిస్(3-36) ఈసారి దెబ్బకొట్టాడు. చితక్కొడుతున్న అభిషేక్‌ను షార్ట్‌పిచ్ బంతితో బోల్తా కొట్టించిన ఎల్లిస్ కాసేపటికే ఫామ్‌లో లేని శుభ్‌మన్ గిల్(15)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. మూడు వికెట్లు పడినా తనదైన షాట్లతో అలరించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24) టిమ్ డేవిడ్ ఓవర్లో మిడాన్ దిశగా సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.ప్రధాన ఆటగాళ్లు ఔటైనా.. తిలక్ వర్మ(29) జతగా అక్షర్ పటేల్(17) ధనాధన్ ఆడాడు. నాలుగో వికెట్‌కు 35 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఎల్లిస్ విడదీశాడు. అయినా సరే.. వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్) మాత్రం తడబడకుండా అబాట్ వేసిన 14వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు వరుసగా 4, 6, 6 తో 19 రన్స్ పిండుకున్నాడు. కానీ.. ఆ మరుసటి ఓవర్లోనే బార్ట్‌లెట్ సంధించిన స్లో డెలివరీకి తిలక్ వికెట్ కీపర్‌కు దొరికాడు. జితేశ్ శర్మ(22 నాటౌట్) అండగా మరో వికెట్ పడకుండా జట్టును గెలిపించారు. 19వ ఓవర్ మూడో బంతికి జితేశ్ బౌండరీ బాదడంతో 5 వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టీ20 నవంబర్ 6న జరుగనుంది.డేవిడ్, స్టోయినిస్ చెరేగగాటాస్ ఓడి బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు ఆరంభంలో ఆస్ట్రేలియాను ఒత్తిడిలోకి నెట్టింది. అర్ష్‌దీప్ సింగ్ (3-35) విజృంభణతో మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును టిమ్ డేవిడ్(74), మార్కస్ స్టోయినిస్(64) అర్ధ శతకాలతో ఆదుకున్నారు. టాపార్డర్ విఫలమైనా జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్న ఈ ఇద్దరూ పెద్ద షాట్లతో విరుచుకపడి స్కోర్ వంద దాటించారు. డేవిడ్ ఔటయ్యాక గేర్ మార్చిన స్టోయినిస్.. మాథ్యూ షార్ట్(26 నాటౌట్) దంచేశాడు. దాంతో.. కంగాఊ టీమ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి186 పరుగులు చేసింది.

# టీమిండియాను ఫైనల్ చేర్చిన రియల్ లైఫ్ కబీర్ ఖాన్



ఇది ఎవరూ రాయని కథ. ఎవరికీ తెలియని కథ. ఇది భారత జట్టు జెర్సీని ఎప్పుడూ ధరించని.. దేశం తరపున ఆడిన వారు సైతం సాధిం చలేని విజయాన్ని సాధించిన ఓ ఆటగాడి విజయ గాథ. అతనికి మైదా నంలో అవకాశం రాదు. కానీ, ఇతరులకు ఆ అవకాశాన్ని అందించాడు. భారత జట్టును ప్రపంచకప్ ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. హ్యాట్రిక్ పరాజయాలు ఎదురైనా మీరే విజేతలు అంటూ జట్టును ముందుండి నడించింది ఒకే ఒక వ్యక్తి. అతడే అమోల్ మజుందార్. ఈయనే భారత మహిళల జట్టు కోచ్. ఈ ఆయన మాజీ డొమెస్టిక్ క్రికెటర్. అమోల్ మజుందార్ తాను క్రికెట్ ఆడే రోజుల్లో చాలా పోరాటమే చేశాడు. పరుగుల వరద పారించినా టీమిండియాలో చోటు దక్కలేదు. అమోల్ స్టోరీ ఏంటో తెలుసుకుందాం.మజుందార్ బాల్యం నుంచే నిరీక్షణ. మజుందార్ జీవితం నిరీక్షణతో ప్రారంభమైంది. 1988లో 13 ఏళ్ల వయసులో.. స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ అయిన హారిస్ షీల్డ్ సందర్భంగా నెట్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం నిరీక్షించాడు. ఆ రోజే అమోల్ జట్టులో ఆడుతున్న సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లి 664 పరుగుల చారిత్రాత్మక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ రోజు ముగిసింది. ఇన్నింగ్స్ కూడా డిక్లేర్ చేశారు. కానీ, అమోల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ సంఘటన అతని జీవితానికి చిహ్నంగా మారింది. బ్యాటింగ్ చేసే అవకాశం అమోల్‌కు ఎప్పుడూ అవకాశం దక్కలేదు. 1993లో బాంబే (ప్రస్తుత ముంబయి) తరపున ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేసిన సమయంలో తన తొలి మ్యాచ్‌లోనే 260 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అది ప్రపంచంలో ఏ ఆటగాడికైనా అత్యధిక తొలి స్కోరు. అతను ఓ గొప్ప బ్యాట్స్‌మెన్ అవుతాడని అంతా భావించారు. కానీ, విధి వేరేలా ఉంది. రెండుదశాబ్దాలకుపైగా కెరీర్‌లో అమోల్ 11వేల పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. కానీ, భారతదేశం తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. టెండూల్కర్, ద్రవిడ్, గంగూలీ, లక్ష్మణ్ వంటి దిగ్గజాలతోనే కెరియర్ ప్రారంభించాడు. వారి నీడలో మజుందార్ కనుమరుగయ్యాడు.తండ్రి చెప్పిన ఒక్క మాటతో.2002 నాటికి దాదాపుగా టీమిండియాలో చోటు దక్కుతుందనుకున్న ఆశను వదులుకున్నాడు. ఎంత రాణించినా సెలెక్టర్లు విస్మరిస్తూనే వచ్చారు. దాంతో ఒక దశలో తనకు ఎప్పుడు అవకాశం వస్తుందో అర్థం కాలేదు. ఆ సమయంలో అమోల్ తండ్రి అనిల్ మజుందార్ 'ఆటను ఆపేయొద్దు. నీలో ఇంకా క్రికెట్ మిగిలి ఉంది' అని చెప్పాడు. ఈ ఒక్క మాట అమోల్ జీవితాన్ని మార్చేసింది. మళ్లీ క్రికెట్ ఆడి 2006లో ముంబయి తరపున రంజీ ట్రోఫీని గెలిచాడు. ఈ సమయంలో యువ ఆటగాడు రోహిత్ శర్మకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో తొలి అవకాశం ఇచ్చాడు. అమోల్ మొత్తం 171 మ్యాచుల్లో 11,167 ఫస్ట్-క్లాస్ పరుగులు చేశాడు. రెండు దశాబ్దాలలో 30 సెంచరీలు చేసినప్పటికీ భారత జట్టు తరపున ఆడే అవకాశం దక్కపోవడం గమనార్హం.2014లో అమోల్ రిటైర్‌మెంట్ సమయంలో సచిన్ టెండూల్కర్ మజుందార్ ఆటకు నిజమైన సేవకుడు అని ప్రశంసించాడు. కానీ, అమోల్ హృదయం అంతా శూన్యంతో నిండిపోయింది. 'నేను ఎప్పుడూ భారత జాతీయ జట్టు తరపున ఆడలేదు. అదే నేను మిస్ అయిన ఏకైక విషయం' అని తెలిపాడు. 2014లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత కోచింగ్ మార్గాన్ని ఎంచుకున్నాడు. నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లతో పనిచేశాడు. తక్కువ మాట్లాడుతూ.. ప్రతిదీ లోతుగా అర్థం చేసుకునే కోచ్‌గా మంచి ప్రశంసలు అందుకున్నాడు. 2023 అక్టోబర్‌లో భారత మహిళా క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నియామకమయ్యాడు. భారత జట్టు తరపున ఎప్పుడూ ఆడని వ్యక్తిని కోచ్ ఎలా చేస్తారని చాలా మందిని ప్రశ్నించారు. కానీ, రెండేళ్ల తర్వాత ప్రశ్నించిన వ్యక్తులు తలదించుకుంటున్నారు.

# అంతర్జాతీయ టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్‌బై



**హైదరాబాద్:** స్టార్ క్రికెటర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతానని స్పష్టం చేశాడు. 2011లో జింబాబ్వేపై టీ 20ల్లోకి ప్రవేశించిన కేన్ మామ.. అంతర్జాతీయంగా 93 టీ20లు ఆడి 2,575 పరుగులు చేశాడు. ఇందులో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 95. చివరి మ్యాచ్‌ను 2024లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. కివీస్ తరపున టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 2021లో న్యూజిలాండ్ జట్టును ప్రపంచకప్ ఫైనల్‌ను తీసుకొచ్చాడు. 2016 ప్రపంచకప్‌లో జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 75 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహించాడు.కాగా, తన అతర్జాతీయ టీ20 కెరీర్ పట్ల కేన్ విలియమ్సన్ సంతృప్తి వ్యక్తం చేశాడు. ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ ఫార్మట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయమని భావించానని, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తే.. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టు కూర్పుపై సెలెక్టర్లకు ఓ స్పష్టత ఏర్పడుతుందన్నాడు. మున్ముందు జట్టు ఆడబోయే సిరీస్‌లకు సన్నద్ధం కావాల్సి ఉందని, మెకరికల్లాంటి యువ క్రికెటర్లకు అవకాశం లభిస్తుందని తెలిపాడు. మిచెల్ శాంట్నర్‌ను అద్భుతమైన కెప్టెన్‌గా అభివర్ణించాడు.

# ఆటోకు పండుగ కిక్కు కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు



దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. శనివారం ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్టు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు.అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నీస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంగ్జ్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది.ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి.నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకుపోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

# జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి





అక్టోబర్ నెలకుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.87 లక్షల కోట్లతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయని తెలిపింది. కానీ, ప్రస్తుత సంవత్సరంలో ఇంత కనిష్ఠ స్థాయి వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. సరాసరిగా ఈ ఏడాది 9 శాతం వృద్ధి నమోదైంది. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ 375 ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చేలా తీసుకున్న నిర్ణయంతో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ధరలు భారీగా తగ్గాయి.గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా వసూలైనవి రూ.1.45 లక్షల కోట్లు కాగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుతో రూ.50,884 కోట్లు సమకూరాయి. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ.1.86 లక్షల కోట్లకు చేరుకోగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం ఎగబాకి రూ.1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడం వల్లనే జీఎస్టీ వసూళ్లు ఈ మాత్రమైన నమోదయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి భారీ జీఎస్టీ రేట్ల కోతలు అమలులోకి వచ్చినప్పటికీ పన్ను వసూళు మాత్రం స్వల్పంగా పెరిగాయని, ఈ డిమాండ్ క్రమంగా పెరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రైస్ వాటర్‌హౌజ్ అండ్ కో ఎల్‌ఎల్‌పీ పార్టనర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రాష్ట్రాల్లో పెరిగిన వసూళ్లుపలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ఆయా రాష్ట్రాల్లో తయారీరంగం, సర్వీసెస్, పండుగ సీజన్ కూడా తోడవడం కలిసొచ్చిందని జలాన్ చెప్పారు. ముఖ్యంగా వాహన ధరలు భారీగా పడిపోవడం, పండుగ సీజన్ కూడా కావడంతో ఎగబడి కొనుగోళ్లు జరిపారు. అలాగే ఎఫ్‌ఎంసీజీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ విభాగాలు అంచనాలకుమించి రాణించినట్టు చెప్పారు.

# స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఇవి తెలుసుకోండి

అన్ని పెట్టుబడులు రాబడిని తెస్తాయని కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. ఇది స్టాక్‌లకుచ, కొత్త వ్యాపారాలకు చాలా బలంగా వర్తిస్తుంది. ఏ రకమైన వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలో, ఏ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలో నిర్ణయించడం అంత సులభం కాదు. ఏదో ఒక ప్రభావంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. ఇది వ్యాపారం లేదా స్టాక్ గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేయకపోయినా, గుడ్డిగా ఇన్వెస్ట్ చేసినా దారుణంగా నష్టపోతారు. కొన్ని ముఖ్యమైన అంశాలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం. స్టాక్ పెట్టుబడిదారులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలేంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.మునుపటి ఆదాయ వృద్ధిగత 3-5 సంవత్సరాలలో కంపెనీ ఎంత ఆదాయ వృద్ధిని సాధించిందో చెక్ చేయండి. అందుకోసం రెండంకెల అనువైనది. కొన్ని కంపెనీలు చాలా ఎక్కువ ఆదాయం, లాభాలను చూపిస్తున్నాయి. కానీ, వారి వద్ద నగదు ఉండదు. ప్రతిదీ వర్కింగ్ క్యాపిటల్ కోసం ఉపయోగిస్తారు. ఒక కంపెనీ తన నికర లాభాన్ని నగదు ప్రవాహంగా మారుస్తుందో లేదో చూడండి.వీటికి ప్రాధాన్యత ఇవ్వండి.ఎంత పోటీ ఉందో చూడండమీరు చూస్తున్న స్టాక్ మార్కెట్‌ను చూడండి. అందులో ఎన్ని కంపెనీలు వ్యాపారం చేస్తున్నాయో, ఎంత పోటీ ఉందో చూడండి. పోటీ ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. అక్కడి కంపెనీలు ఎంత ఆదాయం సంపాదిస్తున్నాయో, ఎంత లాభం పొందుతున్నాయో చూడండి.




# జెప్టోలో ఇక నుంచి ఆ ఛార్జీలు ఉండవు




క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కంపెనీ అన్ని ఆర్డర్‌లపై హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ ఫీజులు, రెయిన్ ఛార్జీలను పూర్తిగా తొలగించింది. ఇంకా రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు డెలివరీ ఇప్పుడు పూర్తిగా ఉచితం. ఇది బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి దిగ్గజాల మధ్య జరుగుతున్న ధరల పోటీలో నిలబడేందుకు జెప్టో ఈ నిర్ణయం తీసుకుంది.జెప్టో కొత్త ఆల్ న్యూ జెప్టో ఎక్స్‌పీరియన్స్ కింద కస్టమర్‌లు ఇప్పుడు ఏ ఆర్డర్‌పైనా హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ లేదా రెయిన్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లపై డెలివరీ ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే తక్కువ ఆర్డర్‌లపై రూ.30 డెలివరీ ఫీజు మాత్రమే వసూలు చేయబడుతుంది, కానీ ఇప్పుడు చిన్న కార్ట్ ఫీజు లేదా అదనపు ఛార్జీ ఉండదు. ప్రత్యేకత ఏమిటంటే జెప్టో ఉచిత డెలివరీ పరిమితి రూ.99 దాని అన్ని పోటీదారుల కంటే తక్కువగా ఉంది. సిగరెట్లు, పొగాకుపై కన్వీనియన్స్ ఫీజును కూడా కంపెనీ తొలగించింది.మార్కెట్ వాటా కోసం పోరాటంజెప్టో జీరో-ఫీ మోడల్ మార్కెట్ వాటాను పెంచుకునే వ్యూహంలో భాగమని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలికంగా అటువంటి ఉచిత మోడల్‌ను నిర్వహించడం సవాలుగా ఉంటుంది ఎందుకంటే ఇది లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతానికి ఇది కస్టమర్లకు గొప్ప వార్త. తక్కువ ధరలు, ఉచిత డెలివరీ, ఇబ్బంది లేని ఆర్డరింగ్‌ను ఆస్వాదించండి.

సోమవారం, నవంబర్ 03, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# నేను అలసిపోయాను పని లేకుండా ఇంట్లో ఉంటే జైల్లో ఉన్నట్టే



టాలీవుడ్ హీరో శర్వానంద్ ఇప్పుడు సరైన హిట్టు కోసం వెయిట్ చేస్తు న్నారు. మనం సినిమా తర్వాత ఆయన నటిస్తోన్న లేటేస్ట్ మూవీ బైకర్. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఇందులో సీనియర్ హీరో రాజశేఖర్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఇందు లో పాల్గొన్న సీనియర్ హీరో రాజశేఖర్ తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. పనిలేకపోతే జైల్లో ఉన్నట్టే ఉందని అన్నారు. బైకర్ సినిమా తనకు చాలా సంతృప్తిని ఇచ్చిన మూవీ అన్నారు. ఈ గ్లింప్స్ ముందే చూపించి ఉంటే హీరో రోల్ చేస్తానని అడిగేవాడినని అన్నారు.రాజశేఖర్ మాట్లాడుతూ.. "గతంలో ఓ సినిమా సాంగ్ షూటింగ్ కోసం ఫారిన్ వెళ్లాం. మా ఫోటోగ్రాఫర్ రాకపోవడంతో అక్కడ ఫోటోగ్రా ఫర్ ను తీసుకున్నాం. ఆయన ఫోటోస్ తీస్తూ.. ఎన్ని సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నారు .. ? ఎన్ని సినిమాలు చేశారు.. ? ఆ తర్వాత ఏం చేయబోతున్నారు? అని అడిగితే రెండు మూడేళ్లు నటించబోయే సినిమాల గురించి చెప్పాను. అప్పుడు అతడు నేను చాలా లక్కీ అన్నాడు. ఎందుకని అడిగితే మీ చేతినిండా పని ఉందని చెప్పాడు. అప్పుడు అంతగా పట్టించుకోలేదు. కానీ వర్క్ లేకుండా ఇంట్లో ఉంటే జైల్లో ఉన్నట్లే ఉంటుంది" అంటూ చెప్పుకొచ్చారు.కరోనా వచ్చిన తర్వాత తాను నడవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు కష్టపడి రెండు మూడు నెలల్లో కోలుకున్నానని.. ఆరు నెలల్లో పూర్తిగా రెడీ అయిపోయానని అన్నారు. దాదాపు వంద సినిమాలు చేసి ఎప్పుడూ సినిమాల గురించే మాట్లాడిన తర్వాత నేను అలసిపోయాను.. ఇకపై హీరోగానే కాకుండా మంచి క్యారెక్టర్స్ చేయాలని ఫిక్స్ అయ్యాను.. ఇదివరకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ నచ్చక చేయలేదు. అభిలాష్ నా దగ్గరకు బైకర్ స్టోరీ చెప్పాడు. నచ్చడంతో ఒకే చెప్పాను అని అన్నారు.

# అచ్చియమ్మ లుక్ అదిరిపోయిందబ్బా




దివంగత హీరోయిన్.. అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ గురించి చెప్పక్కర్లేదు. ధడక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆనతి కాలంలోనే తనదైన ముద్ర వేసింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో నటిగా తనకంటూ ప్రత్యేకం గుర్తింపు తెచ్చుకున్న జాన్వీ ఇప్పుడు తెలుగు సినిమాలపై ఫోకస్ పెట్టింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో అచ్చ తెలుగమ్మాయి%ో% గ్రామీణ యువతిగా తంగం పాత్రలో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత జాన్వీ నటిస్తోన్న రెండో తెలుగు సినిమా పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు ఉప్పెన మూవీ ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్నారు.గతంలో విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ భారీగా అంచనాలు క్రియేట్ చేశాయి. కొన్ని నెలలుగా జోరుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేయనున్నారనే టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండానే జాన్వీ కపూర్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో జాన్వీ పాత్ర ఎలా ఉండబోతుందనేది చిన్న హింట్ ఇచ్చారు. గతంలో దేవర సినిమాలో పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన జాన్వీ.. ఇప్పుడు పెద్ది చిత్రంలోనూ దాదాపు అలాంటి పాత్రలోనే నటించనుంది.ఇందులో అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించనుంది జాన్వీ. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ లో మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. తాజాగా విడుదలైన పోస్టర్స్ ఆకట్టుకుంటున్నాయి. పల్లెటూరి అమ్మాయి పాత్రలో మరింత అందంగా కనిపిస్తుంది జాన్వీ. ఇందులో మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్రలు పోషిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ చేయనున్నారు.

# ఫ్యాన్స్‌కి నిరాశ ఆ కారణంగా మన్నత్ దగ్గర సెలబ్రేషన్స్ రద్దు

బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ తన 60వ జన్మదినాన్ని జరుపు కుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నిన్న రాత్రి నుంచే ముంబైలోని షారుక్ నివాసం 'మన్నత్' వద్ద వేలాది అభిమానులు గుమికూడి తమ అభిమాన నటుడి పుట్టినరోజును సంబరంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే షారుక్ అర్ధరాత్రి తన ఇంటి బాల్కనీలోకి వచ్చి అభిమానులను అభివాదం చేస్తారనే ఆశతో జనాలు రాత్రంతా అక్కడే వేచి చూశారు. అభిమానులు కేకలు కట్ చేసి, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ మన్నత్ ఎదుట పండుగ వాతావరణాన్ని సృష్టించారు.అయితే, ఈసారి ముంబై పోలీస్ విధించిన నియంత్రణల కారణంగా షారుక్ మిడ్‌నైట్ అపియరెన్స్ ఇవ్వలేకపోయారు, దీంతో అభిమానులు కొంత నిరాశ చెందారు. ఇక షారుక్ తన కుటుంబంతో కలిసి అలీబాగ్‌లోని తన ఫార్మ్‌హౌస్‌లో సాదాసీదా వేడుక చేసుకున్నట్లు సమాచారం. ఈ వేడుకకు అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారని తెలుస్తోంది. ఇక అభిమానుల ఉత్కంఠను పెంచుతూ, షారుక్ నటిస్తున్న అత్యంత ఆసక్తికర యాక్షన్ డ్రామా "కింగ్" మొదటి లుక్‌ను ఈరోజే విడుదల చేయనున్నారని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారుక్ కూతురు సుహానా ఖాన్ ప్రధాన పాత్రలో కనిపించనుంది.షారుక్ ఖాన్ 60 ఏళ్ల వయసులోనూ అదే ఉత్సాహంతో, అదే గ్లామర్‌తో అభిమానులను అలరిస్తూ, బాలీవుడ్‌లో తన సత్తాను చాటుకుంటున్నారు. కాగా,షారూఖ్..1992లో విడుదలైన 'దీవానా' సినిమా ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. 'బాజీగర్', 'దుర్', 'డిడిఎల్‌జె', 'కుచ్ కుచ్ హెూతా హై', 'డాన్', 'డాన్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'పఠాన్', జవాన్ వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు షారుఖ్ కు క్రేజ్ తెచ్చిపెట్టాయి. షారుఖ్ ఖాన్ ఆస్తులు 6300 కోట్ల రూపాయలకు పైగా ఉన్నాయి. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన హీరోలలో షారుఖ్ మొదటి స్థానంలో ఉన్నాడు. ఆయన సంవత్సరానికి 280 కోట్ల రూపాయలకు పైగా సంపాదిస్తున్నాడు.





# తెలుగు సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్లలో స్నేహ




ఒకరు. ఒకప్పుడు గ్లామర్ షోకు దూరంగా ట్రెడిషనల్ లుక్స్ లో చూడముచ్చటగా కనిపిస్తూనే.. అద్భుతమైన నటనతో కట్టిపడేసిన హీరోయిన్ ఆమె. ఇప్పటికీ దక్షిణాది ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం తగ్గడం లేదు.తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు స్నేహ. తొలివలపు సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన ఈ అమ్మడు..నాగార్జున, వెంకటేశ్, శ్రీకాంత్ వంటి స్టార్ హీరోలతో అనేక బ్లాక్ బస్టర్ హిట్స్ చేసింది. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు స్నేహ. తొలివలపు సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన ఈ అమ్మడు..నాగార్జున, వెంకటేశ్, శ్రీకాంత్ వంటి స్టార్ హీరోలతో అనేక బ్లాక్ బస్టర్ హిట్స్ చేసింది. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ చిత్రాలలో నటించి జనాలకు దగ్గరైన స్నేహ.. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సొంతం చేసుకుంది. తమిళ్ హీరో ప్రసన్న కుమార్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. స్నేహకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ చిత్రాలలో నటించి జనాలకు దగ్గరైన స్నేహ.. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సొంతం చేసుకుంది. తమిళ్ హీరో ప్రసన్న కుమార్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. స్నేహకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.తెలుగులోకి రీఎంట్రీ ఇచ్చిన స్నేహ, వదిన, అక్క పాత్రలు పోషించింది. రామ్ చరణ్ నటించిన వినయ విదేయ రామ సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో పలు కీలకపాత్రలు పోషించింది. ఇటీవలే విజయ్ నటించిన లియో చిత్రంలోనూ ముఖ్య పాత్ర పోషించింది. తెలుగులోకి రీఎంట్రీ ఇచ్చిన స్నేహ, వదిన, అక్క పాత్రలు పోషించింది. రామ్ చరణ్ నటించిన వినయ విదేయ రామ సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో పలు కీలకపాత్రలు పోషించింది. ఇటీవలే విజయ్ నటించిన లియో చిత్రంలోనూ ముఖ్య పాత్ర పోషించింది. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటున్న స్నేహ.. ఇప్పుడు చీరల వ్యాపారంలో బిజీగా ఉంటుంది. చెన్నైలో స్నేహాలయం పేరుతో షాపింగ్ మాల్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. నివేదికల ప్రకారం స్నేహ ఆస్తులు రూ.45 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటున్న స్నేహ.. ఇప్పుడు చీరల వ్యాపారంలో బిజీగా ఉంటుంది. చెన్నైలో స్నేహాలయం పేరుతో షాపింగ్ మాల్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. నివేదికల ప్రకారం స్నేహ ఆస్తులు రూ.45 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం.స్నేహ నటించడం ప్రారంభించి 25 సంవత్సరాలు అయింది. ఆమె ఒక్కో సినిమాకు కోటి రూపాయలు సంపాదిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చీరకట్టులో అందమైన ఫోటోషూట్లను నెటిజన్లను ఆకట్టుకుంటుంది స్నేహ. ముఖ్యంగా పట్టుచీరల్లో బుట్టబొమ్మలా కనిపిస్తుంది. స్నేహ నటించడం ప్రారంభించి 25 సంవత్సరాలు అయింది. ఆమె ఒక్కో సినిమాకు కోటి రూపాయలు సంపాదిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చీరకట్టులో అందమైన ఫోటోషూట్లను నెటిజన్లను ఆకట్టుకుంటుంది స్నేహ. ముఖ్యంగా పట్టుచీరల్లో బుట్టబొమ్మలా కనిపిస్తుంది.

# 50 కిలోల ఆభరణాలతో టాలీవుడ్‌లోకి వచ్చిన హీరోయిన్



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు ప్రస్తుతం నటిస్తున్న సినిమా జటాధర. భారీ యాక్షన్ ఫాంటసీ డ్రామాగా వస్తున్న ఈ చిత్రానికి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేశాయి. ఈ సినిమాను నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు, హిందీ భాషలలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నడుస్తున్నాయి. ఇందులో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా విలన్ గా కనిపించనున్నారు. అలాగే శిల్పా శిరోద్కర్ సైతం కీలకపాత్ర పోషించనున్నారు. మొదటిసారి తెలుగు సినీరంగంలోకి జటాధర సినిమాతో అడుగుపెట్టనుంది సోనాక్షి. రహస్య శక్తులు, యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ టచ్ తో కూడిన ఈ సినిమా సోనాక్షి కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుందని తెలుస్తోంది.కొన్ని రోజులుగా జటాధర సినిమా ప్రమోషన్లలో పాల్గొంటున్న సోనాక్షి.. తన కెరీర్, పర్సనల్ విషయాలను సైతం పంచుకుంటుంది. తాజాగా తన పాత్రకు సంబంధించి సోనాక్షి చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. తన కెరీర్ లో ఫిజికల్ గా అత్యంత కష్టమైన పాత్ర ఇదే అని అన్నారు సోనాక్షి మాట్లాడుతూ.. "నా కెరీర్ లో ఇది ఫిజికల్ గా అత్యంత కష్టమైన పాత్ర. నేను ధరించిన ఆభరణాల బరువు ఏకంగా 50 కిలోలు ఉండేది. ప్రతిరోజు షూటింగ్ కు సిద్ధం కావడానికి మూడు గంటల సమయం పట్టేది. ఆ కాస్ట్యూమ్ వేసుకుని కదలడమే కష్టం.. కానీ యాక్షన్ సీన్స్ చేయడం మరింత ఛాలెంజ్ గా మారింది. ఆభరణాలు చీరకు కుట్టి వేసేవారు. యాక్షన్ సమయంలో అవి కదలకుండా ఉండేందుకు అలా చేయాల్సి వచ్చేది. రోజంతా ఆ డ్రెస్సులో ఉండడం అలసట కలిగించేది కానీ ఆ పాత్ర అందించిన సంతృప్తి మాత్రం అపారమైనది" అని చెప్పుకోచ్చింది.తెలుగు టీమ్ చాలా ఫ్యాషన్ తో పనిచేసిందని.. జటాధర విజువల్ గా భావోద్వేగంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపింది. ఇన్నాళ్లు హిందీలో వరుస సినిమాల్లో నటించిన ఈ భామ.. ఇప్పుడు తెలుగు అడియన్స్ ముందుకు వస్తుంది.

# హౌస్‌లో ఒంటరి పోరాటం అందరి ఫోకస్ ఆమె మీదే విన్నర్ రేసులో తనూజ



ప్రస్తుతం బిగ్ బాస్ సీజన్ 9లో రణరంగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సీజన్ లో అందరి ఫోకస్ కేవలం ఒక్క కంటెస్టెంట్ పైనే ఉందని చెప్పొచ్చు. షో మొదలైనప్పటి నుంచి పాజిటివ్ కామెంట్స్ సొంతం చేసుకుంటున్న కంటెస్టెంట్లలో తనూజ ఒకరు. ఈ బ్యూటీ టాప్ 5 పక్కా అని ముందు నుంచి టాక్ వినిపిస్తుంది. ఇక ఇప్పుడు విన్నర్ రేసులో ఉండడం ఖాయమంటున్నారు.తనూజ గౌడ.. అలియాస్ తనూజ పుట్టస్వామి.. ఇప్పుడు ఈ పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమోగుతుంది. ఒకప్పుడు ముద్ద మందారం సీరియల్ ద్వారా విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ అమ్మడు.. చాలా కాలం తర్వాత ఇప్పుడు బిగ్ బాస్ సీజన్ 9తో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇప్పుడు బిగ్ బాస్ షోలో అందరి ఫోకస్ ఆమె మీద ఉందని చెప్పొచ్చు. ముందు నుంచి ఈ అమ్మడు టాప్ 5 పక్కా అనే కామెంట్స్ వచ్చాయి. ఇక ఇప్పుడు ఆమె విన్నర్ రేసులో ఉండడం ఖాయమని కనిపిస్తుంది. అయితే కొన్ని రోజులుగా హౌస్ లో తనూజ బాండింగ్స్ అన్ని దూరం కాగా.. ఒంటరి పోరాటం చేస్తుంది. ఇప్పుడు బిగ్ బాస్ షోలో అందరి ఫోకస్ ఆమె మీద ఉందని చెప్పొచ్చు. ముందు నుంచి ఈ అమ్మడు టాప్ 5 పక్కా అనే కామెంట్స్ వచ్చాయి. ఇక ఇప్పుడు ఆమె విన్నర్ రేసులో ఉండడం ఖాయమని కనిపిస్తుంది. అయితే కొన్ని రోజులుగా హౌస్ లో తనూజ బాండింగ్స్ అన్ని దూరం కాగా.. ఒంటరి పోరాటం చేస్తుంది నిజానికి ముద్ద మందారం సీరియల్ ద్వారా తనూజకు తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉంది. లో ముందు వారాల్లో తన ఆట తీరుతో ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు మాత్రం రేషన్ మేనేజర్ గా తనూజ అందరితో గొడవలు పడుతూ కనిపిస్తుంది. ముఖ్యంగా ఆమె ఫ్రెండ్స్ సైతం తనూజపై సీరియస్ అవుతున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com